# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

25.9.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 100 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana








## సిరిసిల్ల డీపీఆర్వో శ్రీధర్ సస్పెన్షన్

సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీధర్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మధ్య సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మొదలైన ప్రోటోకాల్ వివాదం కాస్త డీపీఆర్వో మెడకు చుట్టుకుంది.



- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కించపరిచే విధంగా ఉన్న కార్టూన్‌నీ పోస్ట్ చేసిన డీపీఆర్వో
- సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

06

## బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

04

- ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం
- 6వేల కోట్ల రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు
- దేశవ్యాప్తంగా 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



## కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు



- ఉత్తమ్, రేవంత్ మాటలకు పోలికేది
- చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా
- ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు.

మిగతా 3 పేజీలో

## తెలంగాణ తల్లి ఫ్లైఓవర్‌గా తెలుగుతల్లి ఫ్లైఓవర్

2 పేజీలో




# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

### హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ జీసీసీ ప్రారంభం

- సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు
- మొదటి జీసీసీ కోసం తెలంగాణను ఎంచుకోవడం గర్వకారణం

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిటి సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొదటి జీసీసీని ఏర్పాటు చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు.

మిగతా 2 లో




## గ్రూప్-1 విజేతలకు ఊరట

పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే

సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం

అక్టోబర్ 16కు విచారణ వాయిదా

02



## ఇందిరమ్మ లబ్ధిదారులకు నిధులు

- 1612.37 కోట్లు విడుదల

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ గౌతం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు ఆయన బుధవారం పేర్కొన్నారు.

02



## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

- కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు


02



## పహల్గామ్ ఉగ్రవాదులకు సహకరించిన వ్యక్తి అరెస్ట్

02

## నీట్ టాపర్ ఆత్మహత్య



02



## ఆర్టీసీలో ఏఐ

- మరింత వేగంగా సేవలకు నిర్ణయం
- ఏఐ వినియోగం కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు
- యాజమాన్యానికి మంత్రి పొన్నం అభినందన

తమ సేవలను మెరుగు పరుచుకునేందుకు ఆర్టీసీ మరో అడుగు వేసింది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను విస్తృతంగా వినియోగించాలని నిర్ణయించింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపుతో పాటు సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశం.

02

## బీజేపీ బలపడుతోంది

- అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ

మిగతా 3లో



## గిగ్ వర్కర్లకు తీరని ద్రోహం

- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం
- గిగ్ వర్కర్లకు కేటీఆర్ భరోసా

వివరాలు 3వ పేజీలో

## కరీంనగర్ డాక్టర్ దంపతులను పార్టీకి ఆహ్వానించిన కేటీఆర్

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
2 కరీంనగర్ గురువారం 25 సెప్టెంబర్ 2025

# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు- చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు-) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ-, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ- సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ- సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబల్ కేపబిలిటీ- సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి.



# గ్రూప్-1 విజేతలకు ఊరట

## పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే

## సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది. గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లో చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా? అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

## కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలు కాగా.. బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలు పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది. రిజర్వేషన్లు 50శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తే 50 శాతం దాటుతుందని.. సుప్రీంకోర్టు తీర్పు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50 శాతం మించకూడదని పిటిషన్లు వేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ రెండు పిటిషన్లను కొట్టివేసింది.

# బీఆర్ఎస్‌లోకి శంషాబాద్ బీజేపీ నేత



**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** శంషాబాద్ మున్సిపాలిటీలో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపాలిటీలో బీజేపీ సీనియర్ నాయకుడిగా ఉన్న కౌలను ప్రదీప్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శంషాబాద్ ప్రాంతంలో ప్రదీప్ రెడ్డికి ఉన్న మంచి పేరు, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. కౌలను ప్రదీప్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు, అభిమానులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

# ఈడీ విచారణకు సోనూసూద్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్24 :** బాలీవుడ్ నటుడు సోనూ సూద్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో విచారణకు రావాలని ఈడీ గతంలో సోనూ సూద్‌కి సమన్లు జారీ చేసింది. అయితే కొన్నిరోజులుగా పంజాబ్‌లోనే ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన సోనూ తాజాగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. విచారణలో భాగంగా.. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వాటితో సోనూ సూద్‌కి ఉన్న సంబంధాలు ప్రచారానికి తీసుకున్న డబ్బుల గురించి అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నట్లు- సమాచారం. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ఈడీ విచారించింది. ఇటీ-వల సురేశ్ రైనా, యువరాజ్ సింగ్, నటి మంచు లక్ష్మి, నటు-డు విజయ్ దేవరకొండ, రానా కూడా విచారణకు హాజరయ్యారు. చట్టవిరుద్ధమైన బెట్టింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించడం, నల్లధనం లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగానే పలువురు సెలబ్రిటీలను ఈడీ ప్రశ్నిస్తోంది.

# ఆర్టీసీలో ఏఐ వినియోగం

## మరింత వేగంగా సేవలకు నిర్ణయం • ఆర్టీసీకి మంత్రి పొన్నం అభినందన




**హైదరాబాద్,సెప్టెంబర్ 24:** అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ సేవలను మెరుగు పరుచుకునేందుకు ఆర్టీసీ మరో గొప్ప అడుగు వేసింది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విస్తృతంగా వినియోగించాలని నిర్ణయించింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుతో పాటు- సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశం. దేశంలోనే తొలిసారిగా ఏఐ వినియోగించిన ప్రజా రవాణా సంస్థగా తెలంగాణ ఆర్టీసీ నిలిచింది. ఏఐ ప్రాజెక్టు అమలుకు హన్స్ ఈక్విటీ- పార్ట్‌నర్స్ ఎల్ఎల్‌పీ అనే సంస్థ ఆర్టీసీకి తోడ్పాటు- అందిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహాలను అందించి, అన్ని డిపోల్లో సులభంగా అమలు జరిగేలా ఆ సంస్థ సహకరిస్తోంది. సంస్థలో ఏఐ వినియోగం కోసం ఒక ప్రత్యేక టీంను యాజమాన్యం ఏర్పాటు చేసింది. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి ఆ టీంలో ప్రాధాన్యం ఇచ్చింది. ఏఐ వాడకంపై ఆ టీమ్‌కు హన్స్ ఈక్విటీ- పార్ట్‌నర్స్ శిక్షణ ఇస్తోంది. ఏఐ ప్రాజెక్టులో భాగంగా మొదట 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తున్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల ఆధారంగా ఆరోగ్య పరిస్థితిని ఏఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో అంచనా వేస్తున్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా ఆరు డిపోల్లో అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం అన్ని డిపోల్లోనూ ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. త్వరలోనే ఏఐ ద్వారా ఆటోమేటిక్ షెడ్యూలింగ్‌ను సంస్థ ప్లాన్ చేస్తోంది. రోజు, తిథి, పండుగలు, వారాల్లో ఏఐ మెషిన్ లెర్నింగ్ సహకారంతో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి ఆ మేరకు బస్సులను సంస్థ ఏర్పాటు- చేయనుంది. ఆర్టీసీలో ఏఐ ప్రాజెక్ట్ అమలు తీరు గురించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బుధవారం రవాణా, బీసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ఉన్నతాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్టీసి ఎండి, విసి సజ్జనార్, ఆర్టీసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తమ పనితీరు మెరుగుపరచుకోడానికి ఏఐని వినియోగించుకోవడం పై మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆర్టీసి ఉన్నతాధికారుల కృషిని అభినందించారు. ప్రపంచంలో ప్రస్తుతం ఏఐ ప్రభావితం చేయని రంగమే లేదని, రవాణా వ్యవస్థలో మార్పులను గుర్తించి ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఏఐని వినియోగించు కోవాలని ఛాలెంజింగ్ గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ ఏఐ ప్రాజెక్ట్ అమలుకు సమష్టిగా పనిచేసి ఆర్టీసిని మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయాలని సూచించారు. సంస్థ అభివృద్ధిలో భాగస్వాములుగా పనిచేస్తూ 2021 నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఎస్ఐపీ అమలు, ఏఐ ప్రాజెక్ట్ రూపకల్పనలో విశేషంగా తోడ్పడిన హన్స్ ఈక్విటీ- పార్ట్‌నర్స్ ఎల్ఎల్‌పికి చెందిన త్రినాధబాబు, సునీల్ రేగుళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. సంస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేసేందుకే ఏఐ ప్రాజెక్టు అమలు చేస్తున్నామని ఆర్టీసి ఎండి సజ్జనార్ తెలిపారు. ఏఐ వినియోగం వల్ల సేవల్లో మరింత వేగం, కచ్చితత్వం, స్పష్టత ఉంటు-ందని ఆయన వివరించారు. ప్రయాణికుల అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి స్మార్ట్ షెడ్యూలింగ్ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజా రవాణా రంగంలో సాంకేతికతను వినియోగించి దేశంలోనే తొలి మోడల్‌గా టీజిఎస్ ఆర్టీసి నిలవడం గర్వకారణమని అన్నారు. ఈ సమావేశంలో సంస్థ ఈడీలు మునిశేఖర్, ఖుస్రోషా ఖాన్, వెంకన్న, రాజశేఖర్, సిటిఎం శ్రీదేవి, సిపిఎం ఉషాదేవి, సిఈఇటి శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న నీట్ టాపర్



**ముంబై,సెప్టెంబర్ 24:** మెడిసిన్ చదవడం ఇష్టం లేక టాప్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనురాగ్ అనిల్ బోకర్ అనే విద్యార్థి నీట్ ఎగ్జామ్‌లో 99.9 శాతం మార్కులు వచ్చాయి. నీట్‌లో ఓబీసీ కేటగిరీలో 1475 ర్యాంకు సాధించాడు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్ ప్రాంతంలో ఓ ఎంబీబీఎస్ కాలేజీలో అడ్మిషన్ పొందేందుకు వెళ్లాల్సి ఉండగా అతడు ఇంట్లోనే ఉరేసుకున్నాడు. తాను వైద్య వైద్య అభ్యసించడం ఇష్టం లేకనే ఆత్మహత్య చేసుకున్నానని సూసైడ్ లేఖలో పేర్కొన్నాడు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు నిధులు

## రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల

**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్దిదారులకు రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు- హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు- ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్దిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామని వివరించారు.లబ్దిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ కానిపక్షంలో, వారు తమ అకౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి పారదర్శకమైన విధానంతో, అధునాతన టెక్నాలజీని వినియోగించుకుంటూ ప్రతి సోమవారం నాడు లబ్దిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ వారంలోనే (24 సెప్టెంబర్ నాటికి) రికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధించిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్దిదారులకు విడుదల చేసినట్లు తెలిపారు.

# పహల్గామ్ ఉగ్రవాదులకు సహకరించిన వ్యక్తి అరెస్ట్

**శ్రీనగర్,సెప్టెంబర్ 24:** జమ్ముకాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రవాద దాడి కేసులో టెర్రరిస్టులకు సహకరించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఏప్రిల్ 22న పహల్గామ్ సమీపంలోని బైసారన్ లోయలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా హత్య చేసిన సంఘటన తెలిసిందే. అయితే, ఈ దాడి చేసిన ఉగ్రవాదులకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లష్కరే తోయిబా కార్యకర్తను బుధవారం జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆపరేషన్ మహాదేవ్ సమయంలో స్వాధీనం చేసుకున్న ఉగ్రవాదుల ఆయుధాలు, ఇతర సామగ్రిని విచారణ విశ్లేషించిన తర్వాత.. ఉగ్రవాదుల కదలికను సులభతరం చేయడంలో అతని పాత్ర ఉందని నిర్ధారించిన పోలీసులు అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడిని కుల్గాం జిల్లాకు చెందిన 26 ఏళ్ల మహ్మద్ యూసుఫ్ కటారియాగా గుర్తించారు. అతను సీజనల్ టీచర్‌గా పని చేస్తున్నాడని అధికారిక వర్గాలు తెలిపాయి. కటారియా సహచరులను గుర్తించేందుకు, విస్తృత ఎల్ఈటీ నెట్‌వర్క్‌ను నిర్వీర్యం చేసేందుకు తదుపరి దర్యాప్తు జరుగుతోందని పోలీసులు తెలిపారు.

# తెలంగాణ తల్లి ఫ్లైఓవర్‌గా తెలుగుతల్లి ఫ్లై ఓవర్

## జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ తీర్మానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పేరును తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్‌గా మార్చాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ గా నామకరణం చేస్తూ కార్పొరేషన్‌కు సిఫార్సు చేయాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం ఆమోదించింది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్టాండింగ్ కమిటీ సమావేశం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగింది. కమిటీ సమావేశంలో 14 ఎజెండా అంశాలు, 10 టేబుల్ ఐటమ్‌లకు స్టాండింగ్ కమిటీ- ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 25 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# బీజేపీ క్రమంగా బలపడుతోంది

మొదటి పేజీ తరువాయి

ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు.



ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

- ఎన్నికల ముందు హామీ ఇచ్చి మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కేటీఆర్ భరోసా



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 :** గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు-, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు- మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ-ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా-టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖుదర్, శ్యామ్ సుందర్, లోకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటుంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు-ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని అనుకున్నారు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకోకపోవడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలంతా స్థానికంగా ఉన్న తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయినా.. కేసీఆర్ మాత్రం మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అనుకున్నారని తెలిపారు. అయితే, అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బంగారుపల్లెంలో పెట్టి ఇచ్చిన తెలంగాణను కాంగ్రెస్ నేతలు ఆగమాగం చేశారని మండిపడ్డారు. దేవుని పేరు చెప్పి ఓట్లు- వేసుకోవడం ఒక్కటే బీజేపీకి తెలుసన్న కేటీఆర్.. దేవుని పేరు చెప్పారనే కరీంనగర్ ఎంపీగా బీజేపీ అభ్యర్థిని గెలుపించారని అన్నారు. కాంగ్రెస్ దొంగ మాటలు హైదరాబాద్ ప్రజలు నమ్మలేదని.. కానీ ఊళ్లలో నమ్మి మోసపోయారని కేటీ-ఆర్ వ్యాఖ్యానించారు. బుధవారం కరీంనగర్ కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు రోహిత్ రెడ్డి,



గౌతమి రెడ్డిని కేటీ-ఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో వారిద్దరికీ గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు. కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ-ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు- లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదుఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు బిల్డప్ ఇస్తున్నరు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు.కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.

# బతుకమ్మ ఉత్సవాలు.. బతుకమ్మకుంట ప్రారంభోత్సవం

## భారీగా ఏర్పాట్లు చేయండి: సిఎస్ ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** ఈనెల 29 న సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే భారీ బతుకమ్మ కార్యక్రమంతో పాటు 26న రాష్ట్ర ముఖ్యమంత్రిచే బతుకమ్మకుంట ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. 29న నిర్వహించే కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డ్ లో నమోదయ్యే అవకాశం ఉన్నందున విస్తృత ఏర్పాట్లు- చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ, అంబర్ పేట్ లో ప్రభుత్వం పునరుద్ధరించిన బతుకమ్మ కుంటను రాష్ట్ర ముఖ్యమంత్రి 26 న ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో హాజరవుతున్నందున తగు ఏర్పాట్లను చేపట్టాలని జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులను ఆదేశించారు. బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఆహ్వానాలను ప్రజాప్రతినిధులు, వీఐపీ లకు సకాలంలో పంపించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు. సాయంత్రం 4 గంటల నుండే పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ కుంటకు చేరుకునే అవకాశమున్నందున శానిటేషన్, తగు బందోబస్తు, తాగునీటి సదుపాయం తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. అదేవిధంగా, 29 న సరూర్ నగర్ స్టేడియంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గిన్నెస్ బుక్ రికార్డ్ బతుకమ్మ కార్యక్రమంలో దాదాపు 10 వేలకు పైగా మహిళలు బతుకమ్మలతో హాజరవుతారని వెల్లడించారు. సరూర్ నగర్ స్టేడియంలోనూ మహిళలకు మౌలిక సదుపాయాల ఏర్పాటుతో పాటు స్టేజి ఏర్పాట్లు-, విద్యుదీకరణ, శానిటేషన్ లను చేపట్టాలని రామకృష్ణా రావు స్పష్టం చేశారు. వీటితో పాటు-, 27 న ట్యాంక్ బండ్ పై సాయంత్రం బతుకమ్మ కార్నివల్, 29 న పీపుల్స్ ఎ÷-లాజా, 30 న ట్యాంక్ బండ్ పై పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశామని టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వెల్లడించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, నగర పోలీస్ కమిషనర్ సి.వీ. ఆనంద్, ఆర్టీసీ ఎం.డీ సజ్జనార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, టూరిజం ఎండీ వల్లూరు క్రాంతి, హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాల కలెక్టర్లు హరిచందన, నారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల హెచ్చరిక నేపథ్యం

## గిన్నిస్ బతుకమ్మ వేదిక సరూర్‌నగర్‌కు మార్పు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** బతుకమ్మ ఉత్సవాలను ఎల్‌బి స్టేడియం నుంచి సరూర్‌నగర్ స్టేడియానికి మార్చారు. ఈనెల 28 న ఎల్.బీ. స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన గిన్నిస్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఈవెంట్ ను 29 వ తేదీకి వాయిదా వేసినట్లు- రాష్ట్ర పర్యాటక శాఖ తెలియచేసింది. ఈ వరల్డ్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఉత్సవాన్ని ఎల్.బీ. స్టేడియంలో కాకుండా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు- తెలిపింది. సరూర్ నగర్ లో సెప్టెంబర్ 29 న నిర్వహించే అతిపెద్ద బతుకమ్మ ఉత్సవానికి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరవుతారని తెలిపింది. వరసగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ఎల్.బి స్టేడియం నుండి సరూర్ నగర్ స్టేడియంకు మార్చినట్లు- ఒక ప్రకటనలో పర్యాటక శాఖ తెలియచేసింది.

# ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

## మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం ● సుప్రీం కోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీసు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

# బీసీ రిజర్వేషన్లపై దాగుడుమూతలు

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ శ్రీనివాసగౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** బీసీ రిజర్వేషన్ల బిల్లు గురించి దిల్లీ పెద్దలను సీఎం రేవంత్‌రెడ్డి ఏనాడూ అడగలేదని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు మొదట చట్ట సవరణ అన్నారని.. తర్వాత ఆర్డినెన్స్.. ఇప్పుడు జీవో అంటున్నారన్నారు. బిల్లుల పేరుతో బీసీలను అవమానిస్తే ఊరుకునేది లేదని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలు అడగకపోయినా.. కాంగ్రెస్ పార్టీయే హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుపై ఆ పార్టీ మోసం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ అంశం విద్య, ఉద్యోగాల్లో లక్షల మంది జీవితాలతో ముడిపడి ఉంది. జీవో ఇచ్చి కేవలం రాజకీయ పదవులకే సరిపెడితే ఊరుకునేది లేదు. రాజకీయ పదవుల్లోనూ బీసీలకు పూర్తి న్యాయం చేయలేదు. బిల్లు ఆమోదం కోసం దిల్లీలో ధర్నాలు చేశారు. కానీ.. ఎవరినీ అడగలేదు. విజయోత్సవ సభ పెడుతున్నామని ఎందుకు వెనక్కి తగ్గారని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. మీడియా సమావేశంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూధనాచారి తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం




# పన్నుల తగ్గింపు.. సంస్కరణ అవుతుందా?

జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ....ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనమండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసిలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కానీ ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మ లా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయం గా కేంద్రమంత్రి గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్న ప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకుకూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది. జిఎస్టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చాలంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు- నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను కొద్ది రోజుల కిందటే పెంచా యి. వీటిపై జిఎస్టిని తగ్గించినా,పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభత్యాలను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్ఎంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే..అందుకు అడుగులు వేస్తే వాటిని మాత్రమే సంస్కరణలు అనవచ్చు.

# బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

- ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం
- రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు
- దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో రైల్వేకు సంబంధించి రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ- మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు- దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు- కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు-, 5,023 ఎంబీబీఎస్ సీట్లు- పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు- 1,18,190కి, పీజీ సీట్లు- 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025-26 నుంచి 2028-29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు- కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించడంతోపాటు- భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు- ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

# విజయవాడలో ఉపరాష్ట్రపతి పర్యటన

- ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు
- ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్
- పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు
- ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ అంటూ కితాబు



**విజయవాడ,సెప్టెంబర్ 24:** తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ-.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్ అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు. మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు. వీఐపీలు, వీవీఐపీలు తమకి సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

- అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు
- నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి
- ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే



**పాట్నా, సెప్టెంబర్ 24:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై
# న్యాయ విచారణ

### రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ డిమాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** అహ్మదాబాద్‌లో జరిగిన 171 విమాన ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడిని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ఎఫ్ఐపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ రాసింది. ఈ లేఖను సోమవారం అంటే.. సెప్టెంబర్ 22వ తేదీన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రాసింది. కానీ ఈ లేఖ బుధవారం బహిర్గతమైంది. అయితే ఈ ప్రమా ఓదంపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) వైఖరిపై ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ పెదవి విరించింది. ఆ క్రమంలో ఏఏఐబీపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఏఏఐబీ దర్యాప్తు.. విమానయాన రంగంలోని పైలట్ల నైతికతపై ప్రతికూల ప్రభావం చూపు అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు.. ఈ విచారణలో భాగంగా 171 విమాన ప్రమాదంలో మరణించిన పైలట్ సబర్వాల్ నివాసానికి ఏఏఐబీ అధికారులు ఆగస్ట్ 30వ తేదీన వెళ్లారు. ఆ క్రమంలో కెప్టెన్ సబర్వాల్ తండ్రితో ఏఏఐబీ అధికారులు వ్యవహరించిన తీరుపై ఎఫ్ఐపీ ఆక్షేపించింది. ఈ ఏడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని సెకన్లకే విమానం హాస్టల్ భవనంపై కుప్పకూలింది. దీంతో ఒక్కరు మినహాయించి.. విమాన ప్రయాణికులతోపాటు- హాస్టల్‌లో భోజనం చేస్తున్న మెడికోలు సైతం మరణించారు. ఈ ప్రమాదంలో మొత్తం 260 మందికి పైగా మరణించారు. దీంతో ఈ ప్రమాద ఘటనను దర్యాప్తు వివాదంలో చిక్కుకుంది. పైలట్ తప్పిదమే కారణమన్నట్లుగా ఏఏఐబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరిపి.. అసలు వాస్తవాలను వెలుగులోకి తీసుకు రావాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఎఫ్ఐపీ పేర్కొంది.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..







## బోగస్ కిక్ బాక్సింగ్ సంఘాలతో జాగ్రత్త

### క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలి

### తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి

**నేటి సాక్షి, హైదరాబాద్:** కిక్ బాక్సింగ్ పేరిటనకిలీ సంఘాలు ఇచ్చే బోగస్ సర్టిఫికెట్లు తో క్రీడాకారులకు నష్టం కలిగించవద్దని తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. బుధవారం తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం మహిపాల్ కోశాధికారి పీ శ్రీనివాస్ మాట్లాడారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ గుర్తింపు ఇచ్చిన ఏకైక సంఘం తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అని, జాతీయ కిక్ బాక్సింగ్ సంస్థ వాకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ను యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని అధికారిక గుర్తింపులు ఉన్న ఏకైక సంస్థ తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ 2017లో స్థాపించబడి అప్పటినుండి దాని పరిధిని దినదినం విస్తరిస్తూ దాదాపు 25 జిల్లాల్లో పటిష్టమైన సభ్యత్వం నాయకత్వం ఉందని వారు తెలిపారు. ఇదిలా ఉండగా, కొంతమంది అనధికారికంగా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ పేరిట చెల్లుబాటు కానీ రిజిస్ట్రేషన్లతో క్రీడాకారులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దీని నుంచి కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వారు నిర్వహించే పోటీలకు వారు ఇచ్చే సర్టిఫికెట్లకు ఎటువంటి గుర్తింపు లభించదని చెప్పారు. కిక్ బాక్సింగ్ క్రీడా పట్ల వారికి అభిమానం ఉంటే తమతో కలిసి పని చేయాలని, కానీ, చెల్లుబాటు కానీ సంఘాలు పెట్టి క్రీడాకారుల మోసం చేయడం తగదన్నారు. అధికారికంగా అన్ని గుర్తింపులు ఉన్న తమ సంఘానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



## వేములవాడ కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలు

### జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి హాజరు

**నేటి సాక్షి, వేములవాడ:** వేములవాడ కోర్టు ఆవరణలో బుధవారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళ న్యాయవాదులు జ్యూడిషల్ సిబ్బందితో కలిసి జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ దేవుళ్లను పూలతో పూజిస్తాము, కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని, తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కర్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, మహిళా న్యాయవాదులు కొడిమ్యాల సంగీత, జక్కుల పద్మ, తమిరి అన్నపూర్ణ, మొగిలి సుజాత, బూర సరిత, మమత, నక్క వేద జ్యూడిషియల్ మహిళా సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

### క్రీడా శాఖ మంత్రి సతీమణి వాకిటి లలితాశ్రీహరి హాజరు

### పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళా ఉద్యోగినులు, కోచ్‌లు



**నేటి సాక్షి, హైదరాబాద్:** తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి సతీమణి శ్రీమతి వాకిటి లలితా శ్రీహరి అన్నారు. తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఎల్ బి ఇండోర్ స్టేడియంలో జరిగిన బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయష్ రంజన్ సతీమణి డాక్టర్ రుచి జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సతీమణి హర్షశ్రీ శివసేన రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవితో కలిసి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'బతుకమ్మ పండగ నుంచి నేర్చుకోవాల్సింది మన సంప్రదాయం, మన ఆచారాలు, మన సంస్కృతి, మన పండుగలు.. మన పూర్వీకులు ఇచ్చిన సాంస్కృతిక వారసత్వం ఉంది' అని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ మహిళా ఉద్యోగినిలు స్పోర్ట్స్ అథారిటీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు క్రీడాకారిణిలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత ఉత్సాహంగా బతుకమ్మ పండుగ జరగడం, చిన్న పెద్ద హెూదా తేడా లేకుండా అందరినీ ఇందులో భాగస్వామ్యం అయ్యారు.





## రోజూ మధ్యాహ్నం సమయంలో మజ్జిగలో అల్లం రసం కలిపి తాగండి..

### అనేక లాభాలు కలుగుతాయి..!



మజ్జిగను చాలా మంది ఎంతో ఇష్టంగా తాగుతుంటారు. మజ్జిగను అన్నంలో కలిపి తింటారు. లేదా నేరుగా తాగుతారు. మజ్జిగ ప్రో బయోటిక్ ఆహారాల జాబితాకు చెందుతుంది. అందువల్ల మజ్జిగను సేవిస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. భారతీయులు మజ్జిగను ఎంతో కాలం నుంచి తమ రోజువారి ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు గాను చాలా మంది మజ్జిగను సేవిస్తుంటారు. దీని వల్ల వేసవి తాపం తగ్గుతుంది. శరీరంలోని వేడి తొలగిపోతుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అయితే మజ్జిగలో అల్లం రసం కలిపి తాగితే అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. మజ్జిగలో అల్లం రసం కలిపి సేవించడం వల్ల పలు వ్యాధులు నయం అవుతాయని వారు అంటున్నారు. మజ్జిగలో అల్లం రసం కలిపి తాగితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**జీర్ణ వ్యవస్థకు..**

మజ్జిగ అద్భుతమైన ప్రో బయోటిక్ డ్రింక్‌గా పనిచేస్తుంది. ఇది లాక్టో బేసిల్లస్ అనే మంచి బ్యాక్టీరియాను కలిగి ఉంటుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మజ్జిగను తాగితే జీర్ణశక్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అల్లం వల్ల జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుంది. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. దీని వల్ల గ్యాస్ తొలగిపోతుంది. జీర్ణాశయం ఆరోగ్యంగా ఉంటుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. మజ్జిగకు శరీరాన్ని సహజసిద్ధంగా చల్ల బరిచే గుణాలు ఉంటాయి. కనుక శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. వేడి వాతావరణంలో ఉండేవారు మజ్జిగలో అల్లం రసం కలిపి సేవిస్తే ఫలితం ఉంటుంది. శరీరంలోని వేడి తొలగిపోతుంది. అలాగే జ్వరం వచ్చిన వారు తాగితే త్వరగా కోలుకుంటారు. శరీరం చల్లబడుతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ఉత్సాహంగా మారుతారు.

**రోగ నిరోధక శక్తికి..**

మజ్జిగను తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. మజ్జిగలో ఉండే ప్రో బయోటిక్స్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబియల్ సమ్మేళనాలుగా కూడా పనిచేస్తాయి. అందువల్ల మజ్జిగలో అల్లం రసం కలిపి సేవిస్తే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. మజ్జిగలో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని ఎలక్ట్రోలైట్స్‌ను సమతుల్యంలో ఉంచుతుంది. దీని వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. శరీరం కోల్పోయిన ద్రవాలను తిరిగి పొందుతుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు.

**కొవ్వు కరిగేందుకు..**

మజ్జిగలో అల్లం రసం కలిపి సేవించడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. మజ్జిగలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి మజ్జిగ మేలు చేస్తుంది. మజ్జిగను సేవిస్తుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మజ్జిగలో అల్లం రసం కలిపి సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఇక మజ్జిగను మధ్యాహ్నం పూట సేవిస్తే మంచిది. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది కనుక రాత్రి పూట సేవిస్తే శరీరంలో కఫం చేరే అవకాశం ఉంటుంది. కనుక మజ్జిగను మధ్యాహ్నం సేవించాలి. ఇలా మజ్జిగలో అల్లం రసం కలిపి తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

## బాదంనూనెను తాగవచ్చా..?

### దీంతో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి..?

బాదంపప్పును తినడం వల్ల ఎన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. బాదంపప్పును తింటే అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పలు వ్యాధులను నయం చేస్తాయి. బాదంపప్పును రోజూ నీటిలో నానబెట్టి తినాలని పోషకాహార నిపుణులు, వైద్య నిపుణులు సూచిస్తుంటారు. బాదంపప్పులతో స్వీట్లను కూడా తయారు చేస్తుంటారు. అయితే బాదంపప్పు మాత్రమే కాదు, దీని నూనె కూడా మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. బాదంనూనెలో రెండు రకాలు ఉంటాయి. ఒకటి బిటర్ ఆల్మండ్ ఆయిల్ కాగా మరొకటి స్వీట్ ఆల్మండ్ ఆయిల్. బిటర్ ఆల్మండ్ ఆయిల్ పేరుకు తగినట్లుగానే చేదుగా ఉంటుంది. దీన్ని ఔషధంగా లేదా మసాజ్ కోసం వాడుతారు. కనుక దీన్ని లోపలికి తీసుకోకూడదు. కానీ స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను మాత్రం నేరుగా లోపలికి తీసుకోవచ్చు. లేదా వంటకాల్లోనూ ఉపయోగించవచ్చు. ఈ క్రమంలోనే స్వీట్ ఆల్మండ్ ఆయిల్ వల్ల మనకు అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి.



**గుండె ఆరోగ్యానికి..**

స్వీట్ ఆల్మండ్ ఆయిల్ లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ నూనెలో ఓలియిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది ఒమెగా 9 ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. అందువల్ల ఈ నూనెను తీసుకుంటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. బాదంనూనెలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. దీంతో చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్దకం పోతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశ్తి పెరుగుతాయి. తియ్యని బాదంనూనెను స్వల్ప మొత్తాల్లో తీసుకుంటే సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది.

**చర్మ సంరక్షణకు..**

బాదం నూనెలో విటమిన్ ఇ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోజూ ఒక టేబుల్ స్పూన్ తియ్యని బాదంనూనెను తీసుకోవడం వల్ల విటమిన్ ఇ అధికంగా లభించి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. బాదంనూనెను చర్మానికి లేదా శిరోజాలకు రాయవచ్చు. ఇది మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. చర్మానికి కావల్సిన తేమను, మృదుత్వాన్ని అందిస్తుంది. పొడి చర్మం ఉన్నవారికి మేలు చేస్తుంది. బాదంనూనెలో ఉండే విటమిన్ ఇ వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. బాదంనూనెలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు జుట్టు కుదుళ్ల వద్ద ఉండే దురదను తగ్గిస్తాయి. చుండ్రు నుంచి బయట పడేలా చేస్తాయి. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి.

**ఎలా తీసుకోవాలి..?**

స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను కొందరు వంట నూనెగా కూడా ఉపయోగిస్తారు. కొందరు నేరుగా తీసుకుంటారు. అయితే ఫుడ్ గ్రేడ్, అన్ రిఫైన్డ్, వర్జిన్ అనే పేర్లతో ఉండే స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను వాడడం మంచిది. ఇలా లభించూ నూనె అధిక నాణ్యతను కలిగి ఉంటుంది. పోషక విలువలు అధికంగా ఉంటాయి. బిటర్ ఆల్మండ్ ఆయిల్‌ను లోపలికి తీసుకోకూడదు. కానీ చర్మం లేదా శిరోజాలకు రాయవచ్చు. తియ్యని బాదంనూనెను ఒక టేబుల్ స్పూన్ మోతాదులో తీసుకుంటే 120 క్యాలరీల శక్తి లభిస్తుంది. మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు 9.4 గ్రాములు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు 2.3 గ్రాములు లభిస్తాయి. విటమిన్ ఇ ని అధిక మొత్తంలో పొందవచ్చు. స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను కేవలం వంటల్లోనే కాక సలాడ్స్, స్మూతీలపై చల్లి కూడా తీసుకోవచ్చు. ఇలా ఈ నూనెను తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌కు చెందిన ప్రణమ్య ఎలక్ట్రికల్ (సుమన్ శర్మ) బుధవారం 10 విద్యుత్ వీధి దీపాలను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవికి అందజేశారు. వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రఘునందన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. అశోక్ కుమార్ ఉన్నారు.

- నేటి సాక్షి, వేములవాడ



## 1,00,116 విరాళం

వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి జగిత్యాల జిల్లా బ్రాహ్మణవాడకు చెందిన కొత్తపల్లి సత్యనారాయణ రూ.1,00,116 విరాళంగా అందించారు. ఆలయ సిబ్బందికి చెక్కును ఇచ్చారు.

- నేటి సాక్షి, వేములవాడ



# కరీంనగర్ అభివృద్ధికి కలిసి పనిచేస్తున్నాం

## బండి సంజయ్ సహకరిస్తున్నారు

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**నేటి సాక్షి, కరీంనగర్:** కరీంనగర్‌అభివృద్ధి విషయంలో రాజకీయాలకతీతంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి పనిచేస్తున్నట్లు బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకరిస్తున్నారని చెప్పారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బండి సంజయ్ ఆహ్వానం మేరకు పొన్నం ప్రభాకర్ కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో కలిసి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత 18 ఏళ్లుగా అమ్మవారి మాల వేసుకుని మహా శక్తి ఆలయంలో సర్వేజనా సుఖినోభవ (అందరూ బాగుండాలి) దీక్ష చేపట్టి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బండి సంజయ్ ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు అని పేర్కొన్న పొన్నం ప్రభాకర్ సహృద్భావ వాతావరణంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రిగా ఉన్నందున హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏ సమస్య ఉన్నా బండి సంజయ్ దృష్టికి తీసుకెళుతున్నామన్నారు. తామిద్దరం విద్యార్థి సంఘం నుంచి ఎదిగిన నేతలమని, ప్రజల సంక్షేమమే తమ ప్రాధాన్యత అని చెప్పారు.

# పోలీస్ సిబ్బంది పెండింగ్ బిల్లులు మంజూరు చేయించండి

## మంత్రి సీతక్కకు కరీంనగర్ జిల్లా పోలీస్ సంఘం వినతి

**నేటి సాక్షి, కరీంనగర్ :** రాష్ట్రంలో ఇతర ప్రభుత్వ శాఖలకు 2018 పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) బకాయిలు చెల్లించినప్పటికీ, కరీంనగర్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సిబ్బందికి మాత్రం ఇంతవరకు పెండింగ్ బిల్లులు అందలేదని కరీంనగర్ జిల్లా పోలీస్ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై మంత్రి సీతక్కకు వినతి పత్రం సమర్పించింది. అలాగే, పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ఈ వినతి పత్రంలో ప్రస్తావించారు. కొత్త అకాడమిక్ సంవత్సరం ప్రారంభం కావడంతో పిల్లల ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని, దసరా పండుగకు ముందే పెండింగ్ బిల్లులను మంజూరు చేసి తమ కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకునేలా చూడాలని మంత్రిని కోరారు. బకాయిలు వెంటనే మంజూరు చేయాలని పోలీస్ సంఘం కోరింది.



# పెండింగ్ కేసులు పూర్తి చేయాలి

- కరీంనగర్ సీపీ గౌష్‌ఆలం
- కరీంనగర్ టౌన్ ఏసీపీ కార్యాలయం తనిఖీ





**నేటి సాక్షి, కరీంనగర్:** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారం కరీంనగర్ సీపీ గౌష్‌ఆలం సందర్శించారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్షించారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతినెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పీడీఎస్‌బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, పట్టణ సీఐలు రామ్ చందర్ రావు, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీలతతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల డీపీఆర్వో సస్పెన్షన్




- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కించపరిచే విధంగా ఉన్న కార్టూన్‌నీ పోస్ట్ చేసిన డీపీఆర్వో
- సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

**నేటి సాక్షి, సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి వంగర శ్రీధర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మధ్య సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మొదలైన ప్రోటోకాల్ వివాదం కాస్త డీపీఆర్వో మెడకు చుట్టుకుంది. వారం రోజులుగా మీడియాలో.. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్‌కు మధ్య భిన్నమైన కథనాలు ప్రచురితమవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్‌కు, విప్ మధ్య అంతర్యుద్ధం కొనసాగుతుంది. ఇందులో భాగంగా మీడియాలో ప్రభుత్వ విప్‌ను కించపరిచేలా వచ్చిన కార్టూన్‌ను జిల్లా అధికారుల అసోసియేషన్ గ్రూపులో డీపీఆర్వో పోస్ట్ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు డీపీఆర్వోపై రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కు ఆది శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీపీఆర్వో శ్రీధర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.




# రాజేంద్రనగర్‌లో వ్యక్తి దారుణ హత్య

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్‌లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వ్యవసాయ వర్సిటీ సమీపంలో బెంగుళూరు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గుర్తు తెలియని మృతదేహం రక్తం మడుగులో పడి ఉంది. అతి కిరాతకంగా కత్తితో గొంతుకోసి హత్య చేసినట్లు ఆనవాళు ఉన్నాయి. ఎక్కడో హత్య చేసి మృతదేహాన్ని ఇక్కడ పడేసినట్లుగా పోలీసుల అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాల సేకరిస్తున్నారు. వరుస హత్యలతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. గత వారం మహిళను అత్యాచారం చేసి హత్య చేసిన విషయం తెలిసిందే. మంగళవారం మైలార్ దేవుపల్లిలో ఓ వ్యక్తిని హత్య చేసేందుకు సుపారీ తీసుకున్న విషయం విదితమే.

# ఆరోపణలు కాదు.. ఆధారాలతో రా?

## రాంలీలా కమిటీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** రాంలీలాపై ఆరోపణలు కాదు.. ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని కమిటీ అధ్యక్షుడు కుంట రాజేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సవాల్ విసిరారు. బుధవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. రాంలీలా కమిటీకి, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. రాంలీలా పేరుతో రూ. 1.15కోట్లు వసూలు చేశారంటూ రసమయి బాలకిషన్ ఆరోపించారనీ, ఆయన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని కొట్టిపారేశారు. గతంలో రాంలీలాను కేవలం మహాత్మా నగర్ ప్రజలు మాత్రమే నిర్వహించే వారనీ, అలాంటి కార్యక్రమాన్ని రాజకీయంగా వాడుకున్నది మాజీ ఎమ్మెల్యే రసమయేనని ఆరోపించారు. గతంలో రాంలీలా పేరు చెప్పి డబ్బులు వసూలు చేసిన రసమయి బాలకిషన్, ఆ వేదికను తన సినిమా ప్రమోషన్ కు వాడుకున్నారని దుయ్యబట్టారు. కమిటీ పేరు చెప్పి డబ్బులు వసూలు చేసినట్లు నిరూపించాలనీ, లేదంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేష్, సీనియర్ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్, మాచర్ల అంజయ్య, దావు సంపత్ రెడ్డి, పోలు రాము రమేష్, రెడ్డిగాని రాజు పాల్గొన్నారు.

# లంక ఫైనల్ ఛాన్స్ క్లిష్టం



ఆసియాకప్ 2025లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక ప్రస్తానం దాదాపుగా ముగిసింది. చావో రేవోలాంటి మ్యాచ్ లో పాక్ చేతిలో 5 వికెట్లతో పరాజయం పాలైంది. మంగళవారం దుబాయ్ లో జరిగిన సూపర్- 4 మ్యాచ్ లో టాస్ ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంక.. బ్యాటింగ్ వైఫల్యంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేసింది. ఆల్ రౌండర్ కమిందు మెండిస్ సూపర్బ్ ఫిఫ్టీ (44 బంతుల్లో 50, 3 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. షాహిన్ షా అఫ్రిదికి మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18 ఓవర్లలోనే 5 వికెట్లకు 138 పరుగులు చేసి పాక్ పూర్తి చేసింది. ఆల్ రౌండర్ మహ్మద్ నవాజ్ (24 బంతుల్లో 38 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) బాధ్యాతాయుత ఇన్నింగ్స్ తో చివరికంటా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. బౌలర్లలో మహీషా తీక్షణ, వనిందు హసరంగాకు రెండేసి వికెట్లు దక్కాయి. తాజా ఓటమితో లంక టోర్నీ నుంచి దాదాపు నాకౌట్ కాగా, ఫైనల్ ఆశలను మాత్రం పాక్ సజీవంగా ఉంచుకుంది. బుధవారం భారత్, బంగ్లాదేశ్ మధ్య సూపర్-4 మ్యాచ్ జరుగుతుంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంకను షాహిన్ షా అఫ్రిదీ దెబ్బ తీశాడు. ఆరంభంలోనే ఓపెనర్లు పతుమ్ నిసాంక (8), వికెట్ కీపర్ బ్యాటర్ కుశాల్ మెండిస్ డకౌట్ తో పెవిలియన్ కు పంపాడు. దీంతో 18 పరుగులకే ఓపెనర్ల వికెట్లను లంక కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ చరిత్ అసలంక (20) కాసేపు వికెట్ల పతనాన్ని ఆపే ప్రయత్నం చేశాడు. మరో ఎండ్ లో మాత్రం కమిందు.. ఒంటరి పోరాటం చేశాడు. వేగంగా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. అతనికి వనిందు హసరంగా (15), చమ్మిక కరుణరత్నే (17 నాటౌట్) చక్కని సహకారం అందించారు. ముఖ్యంగా కరుణరత్నే తో కలిసి 7వ వికెట్ కు 43 పరుగులను కమిందు నమోదు చేశాడు. ఈ క్రమంలో 43 బంతుల్లో ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు. మిగతా బౌలర్లలో హారీస్ రవూఫ్, హుస్సేన్ తలత్ కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేజింగ్ లో తలత్ జట్టును ఆదుకున్నాడు. బౌలింగ్ లో రెండు వికెట్లను తీసిన తలత్.. బ్యాటింగ్ లో అజేయంగా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అంతకుముందు చిన్న టార్గెట్ ఛేజింగ్ లో పాక్ తడబడింది. టాప్, మిడిలార్డర్ తడబడటంతో ఒకదశలో 80 పరుగులకు సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో తలత్ (32 నాటౌట్) తో కలిసి నవాజ్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ముఖ్యంగా హసరంగా బౌలింగ్ లో వరుసగా ఫోర్లతో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. అదే జోరులో అబేధ్యమైన ఆరో వికెట్ కు 58 పరుగులు జోడించాడు. దీంతో పాక్ విక్టరీని ఖాయం చేసుకుంది.




## ఐసీసీ ర్యాకింగ్స్‌లో అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

### 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్ ప్లేస్‌లో

ఆసియా కప్‌లో రాణిస్తున్న టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ తాజా ఐసీసీ ర్యాకింగ్స్‌లో అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్‌ప్లేస్‌లో ఉన్నాడు. అతడి తర్వాత ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ (844 రేటింగ్స్) రెండో ప్లేస్‌లో ఉన్నాడు . ఇక టీమ్ఇండియా మరో యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. 791 రేటింగ్స్‌తో ప్రస్తుతం తిలక్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. కెప్టెన్ సూర్యకుమార్ కూడా (729 రేటింగ్స్) ఒక స్థానం మెరుగుపర్చుకొని ఆరో ప్లేస్ దక్కించుకున్నాడు. ఇలా టాప్ -10లో ముగ్గురు టీమ్ఇండియా ప్లేయర్లు ఉన్నారు. 25ఏళ్ల అభిషేక్ గతేడాదే అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 21 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ 197.21 స్ట్రైక్ రేట్‌తో 708 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. తాజా ర్యాంకింగ్స్‌తో అభిషేక్ అరుదైన రికార్డ్ సాధించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 900 రేటింగ్ పాయింట్లు సాధించిన భారత మూడో బ్యాటర్‌గా అరుదైన ఘనత సాధించాడు. అభిషేక్ కంటే ముందు సూర్యకుమార్ యాదవ్ 912, విరాట్ కోహ్లీ (909 ఆల్‌టైమ్ బెస్ట్) ఉన్నారు. భారత్ వచ్చే నెలలో ఆస్ట్రేలియా పర్యటను వెళ్లనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో ఉన్న అభిషేక్, ఈ పర్యటనతో వన్డేల్లోనూ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అతడి పేరను వన్డే సిరీస్‌కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే మరో యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ గురించి ప్రస్తుతానికైతే ఎలాంటి అప్డేట్ లేజు. కానీ అభిషేక్?ను ఎంపిక చేస్తారని మాత్రం తెలుస్తోంది. మరోవైపు బౌలింగ్ విభాగంలో పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో రాణిస్తున్న అబ్రార్ ర్యాంక్‌లో భారీ మార్పు వచ్చింది. అతడు 12 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 5లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం 703 రేటింగ్స్?తో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. బంగ్లాదేశ్ పేసర్ మ-ుస్తాఫిజుర్ రహ్మాన్ (660 రేటింగ్స్) ఆరు స్థానాలు మెరుగుపడి టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం అతడు 9వ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. ఇక ఈ లిస్ట్‌లో భారత్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (747 రేటింగ్స్)తో టాప్‌లో ఉన్నాడు.

## పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలు సజీవం

సూపర్ 4లో తమ రెండో మ్యాచ్‌లో నెగ్గిన పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలను పాకిస్థాన్ సజీవంగా ఉంచుకుంది. తొలి మ్యాచ్‌లో భారత్‌తో ఓడిన పాక్, తాజాగా శ్రీలంకతో పోరుతో నెగ్గింది. 134 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాక్ అతి కష్టంమీద ఛేదించింది. చిన్న టార్గెట్‌కే పాకిస్థాన్ చెమటోడ్చింది. 18ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పాక్ లక్ష్యాన్ని అందుకుంది. నవాజ్ (38 పరుగులు బీ 24 బంతుల్లో 3x4, 3x6), తలాత్ (32లి పరుగులుబీ 30 బంతుల్లో 4x4) పాక్ విజయంలో కీలక పాత్ర పోషించారు. లంక బౌలర్లలో తీక్షణ, హసరగం చెరో 2 వికెట్లు, చమీర 1 వికెట్ పడగొట్టారు. శ్రీలంకను తక్కువ స్కోర్?కే పరిమితం చేసిన పాకిస్థాన్, బ్యాటింగ్?లో అంత ఈజీగా రాణించలేదు. ఓ దశలో 11.1 ఓవర్లకు 80 పరుగులే చేసి 5 వికెట్లు కోల్పోయింది. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. కానీ నవాజ్, తలాత్ జాగ్రత్తగా ఆడారు. నెమ్మదిగా పరుగులు చేస్తూ విజయం వైపు నడిపారు. అతి కష్టంమీద విజయం అందించి, పాక్?ను ఫైనల్ రేసులో నిలిపారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 8 వికెట్ల నష్టానికి 133 పరుగులే చేయగలిగింది. అఫ్రిది ధాటికి 18 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. నిసంక (8 పరుగులు), కుషాల్ మెండీస్ (0) ఔటయ్యారు. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. కెప్టెన్ అసలంక (20 పరుగులు), కుశాల్ పెరీరా (15 పరుగులు) ఇన్నింగ్స్‌ను కాస్త చక్కదిద్దారు. ఆ తర్వాత మళ్లీ పట్టు కోల్పోయింది. కమిందు మెండిస్ (50 పరుగులుబీ 44 బంతుల్లో 3%ఇ4, 2ఇ%6) పోరాటంతో శ్రీలంక ఆ మాత్రం గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. ఓ దశలో 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఆ జట్టును కమిందు ఆదుకున్నాడు. చివర్లో హసరంగ (15 పరుగులు), కరుణరత్నే (17) తలో చేయి వేశారు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది 3, రవూఫ్, హుస్సేన్ తలాత్ 2 వికెట్లతో ఆ జట్టును దెబ్బతీశారు.



## అమెరికా క్రికెట్‌పై ఐసీసీ వేటు!




అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇటీవల అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఐసీసీ తమ ప్రకటనలో ఈ సస్పెన్షన్‌కు గల పలు ప్రధాన కారణాలను స్పష్టం చేసింది. అమెరికా క్రికెట్ సంస్థ తమ సభ్యత్వ బాధ్యతలను నియమాలను సరిగా పాటించడంలో పదే పదే విఫలమైంది. ఒక పటిష్టమైన పాలనా వ్యవస్థను రూపొందించుకోవడంలో విఫలం కావడం ఈ నిర్ణయానికి ముఖ్యం కారణం. అమెరికా క్రికెట్ యునైటెడ్ స్టేట్స్ ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ (USOPC) నుండి నేషనల్ గవర్నింగ్ బాడీ (NGB) హోదా పొందలేకపోయింది. ఇది ఒక జాతీయ క్రీడా సంస్థకు తప్పనిసరి. అమెరికా క్రికెట్ తీసుకున్న కొన్ని చర్యలు అమెరికాలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ క్రికెట్ క్రీడకు చెడ్డపేరు తెచ్చిపెట్టాయి. ఇది కూడా సస్పెన్షన్‌కు ఒక ప్రధాన కారణం. ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐసీసీ ఒక సంవత్సరం గడువు ఇచ్చినా, అమెరికా క్రికెట్ దాన్ని పాటించలేకపోయింది. అందుక, ఈ క్రీడ దీర్ఘకాల ప్రయోజనాలను కాపాడేందుకు సస్పెన్షన్ తప్పనిసరైందని ఐసీసీ పేర్కొంది. ఈ సస్పెన్షన్ అమెరికా జాతీయ జట్ల ఆటగాళ్లను ప్రభావితం చేయకుండా ఐసీసీ చర్యలు తీసుకుంది. అమెరికా పురుషుల, మహిళల జట్లు యథావిధిగా ఐసీసీ టోర్నమెంట్లలో పాల్గొనడానికి అనుమతించింది. దీనితో పాటు లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చాలనే ప్రయత్నాలు సజావుగా సాగేలా చూడటానికి కూడా ఐసీసీ హామీ ఇచ్చింది. ప్రస్తుతానికి జాతీయ జట్ల నిర్వహణ, పరిపాలన బాధ్యతలను తాత్కాలికంగా ఐసీసీ లేదా దాని ప్రతినిధులు పర్యవేక్షిస్తారు. దీని వల్ల ఆటగాళ్లకు మద్దతు లభించడంతో పాటు భవిష్యత్తు టోర్నమెంట్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సన్నాహాలు చేసుకోవచ్చు. అమెరికా క్రికెట్ తమ సభ్యత్వాన్ని తిరిగి పొందడానికి ఐసీసీ ఓ మార్గాన్ని చూపించింది. దీని కోసం ఒక సాధారణీకరణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ అమెరికా క్రికెట్‌తో కలిసి పనిచేసి, పాలనాపరమైన, ఆర్థికపరమైన, నియమ నిబంధనలకు సంబంధించిన సంస్కరణలను అమలు చేయడానికి మార్గనిర్దేశం చేస్తుంది. ఈ సంస్కరణలు ఎంతవరకు పురోగతి సాధించాయో కూడా ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఈ కమిటీ సూచనలను అమలు చేసి ఐసీసీకి సంతృప్తి కలిగేలా సంస్కరణలు చేపడితేనే అమెరికా క్రికెట్ సభ్యత్వం తిరిగి పునరుద్ధరించబడుతుంది. అమెరికాలో క్రికెట్‌కు సంబంధించిన వివాదాలు ఇదే మొదటి సారి కాదు. గతంలో ఉన్న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా క్రికెట్ అసోసియేషన్ సంస్థను కూడా ఇదే తరహా పాలనా వైఫల్యాల కారణంగా 2017లో ఐసీసీ బహిష్కరించింది. దాని స్థానంలో అమెరికా క్రికెట్ ఏర్పడింది. 2024లో వెస్టిండీస్‌తో కలిసి టీ20 ప్రపంచ కప్ ను విజయవంతంగా నిర్వహించినప్పటికీ.. అమెరికా క్రికెట్ బోర్డు తమ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోలేకపోయింది. గత సంవత్సరం ఐసీసీ వార్షిక సమావేశంలో దీనికి ఒక ఏడాది గడువు ఇచ్చినా.. ఆ గడువు ముగియడంతో ఈ సస్పెన్షన్ నిర్ణయం తప్పనిసరైంది. ఈ తాజా పరిణామం అమెరికాలో క్రికెట్ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది.

## అబ్రార్‌కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై




ప్రత్యర్థి ఎవరైనా సరే ఆసియా కప్‌లో పాకిస్థాన్ ఆటగాళ్ల తీరు మాత్రం మారడం లేదు. కవ్వింపు చర్యలు మ్యాచ్ మ్యాచ్?కూ పెరిగిపోతున్నాయి. తాజాగా శ్రీలంకతో మ్యాచ్‌లోనూ మైదానం హీట్ ఎక్కింది. శ్రీలంక బ్యాటింగ్ చేస్తున్న సమయంలో పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్, శ్రీలంక ప్లేయర్ వానిందు హసరంగను ఔట్ చేశాడు. అనంతరం హసరంగను రెచ్చగొట్టే విధంగా అబ్రార్ సెలబ్రేషన్ చేసుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ మ్యాచ్‌లో తొలుత శ్రీలంక బ్యాటింగ్‌కు దిగింది. అయితే లంక బ్యాటింగ్ అంత ఆశించిన స్థాయిలో సాగలేదు. 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి లంక కష్టాల్లో పడింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన హసరంగా, కమిందు మెండిస్‌తో జత కట్టాడు. అతడితో భాగస్వామ్యం నిర్మించే బాధ్యత తీసుకున్నాడు. 13 బంతుల్లోనే 15 పరుగులు బాది (2 ఫోర్లు) మంచి టచ్‌లో కనిపించాడు. అయితే అతడిని అబ్రార్ 12.1 ఓవర్ వద్ద ఓట్ చేశాడు. క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో అబ్రార్ తన అహంకారాన్ని ప్రదర్శించాడు. హసరంగ సిగ్నేచర్ సెలబ్రేషన్ (ఫోన్ కాల్)ను అబ్రార్ అనుకరించాడు. హసరంగను రెచ్చగొట్టే విధంగా అతడి వైపునకు కోపంగా చూస్తూ సెలబ్రేషన్ చేసుకున్నాడు. కాగా, 134 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో పాక్ అంత ఈజీగా నెగ్గలేదు. ఓపెనర్లు ఫర్హాన్ (24 పరుగులు), ఫకర్ జమాన్ (17) వేగంగా ఆడడంతో పాక్ త్వరగానే నెగ్గుతుందని అనిపించింది. కానీ, ఆరో ఓవర్లో ఒక బంతి గ్యాప్‌లో ఓపెనర్లిద్దరూ పెవిలియన్ చేరారు. 5.5 ఓవర్ వద్ద జమాన్ భారీ షాక్‌కు ప్రయత్నించగా, హసరంగ సూపర్ క్యాచ్ పట్టాడు. దీంతో పాక్‌కు కౌంటర్‌గా అబ్రార్ సెలబ్రేషన్‌ను హసరంగ అనుకరించాడు. రెండు చేతులు కట్టుకొని 'పెవిలియన్‌కు వెళ్లిపో' అన్నట్లు అబ్రార్ చేసే సెలబ్రేషన్‌ను హసరంగా అనుకరించాడు. దీంతో అబ్రార్ తల కిందకు దించుకున్నాడు. ఇలా అబ్రార్‌కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చాడు. ఈ ఇద్దరి మధ్య జరిగిన హీట్ సీన్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కష్టం మీద నెగ్గింది. 134 రన్స్‌ను 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇక మ్యాత్ అనంతరం షేక్‌హ్యాండ్ ఇచ్చుకునే సమయంలో హసరంగ-అబ్రార్ ఒకరినొకరు ఎదురుపడ్డారు. మళ్లీ ఏదైనా గొడవ జరుగుతుందా అని అందరూ అనుకున్నారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఇద్దరూ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి ఇరువురు ఒక హగ్ ఇచ్చుకున్నారు.

## ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు జైత్ర యాత్ర

### 51 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాపై విజయం

### విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు దుమ్మురేపుతోంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత కుర్రాళ్ల జట్టు 51 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా అండర్ 19 టీమ్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ(68 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 70), విహాన్ మల్హోత్ర(74 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 70), అభిజ్ఞాన్ కుందు(64 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71) హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. కెప్టెన్ ఆయుష్ మాత్రే(0, 3/27) బ్యాటింగ్‌లో విఫలమైన బౌలింగ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత అండర్ 19 జట్టు 49.4 ఓవర్లలో 30 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా అండర్ 19 బౌలర్లలో విల్ బైరమ్ మూడు వికెట్లు తీయగా.. యశ్ దేశ్‌ముఖ్ రెండు వికెట్లు పడగొట్టాడు. బార్టన్, స్కిల్లర్, జాన్ జేమ్స్, ఆర్యన్ శర్మ తలో వికెట్ తీసారు. అనంతరం ఆస్ట్రేలియా అండర్ 19 జట్టు 47.2 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌటైంది. జయ్‌డెన్ డ్రాపర్(72 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 107) సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్యన్ శర్మ(44 బంతుల్లో 2 ఫోర్లతో 38) పర్వాలేదనిపించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత అండర్ 19 బౌలర్లలో ఆయుష్ మాత్రే(3/27) మూడు వికెట్లు తీయగా.. కాన్షిక్ చౌహన్(2/50) రెండు వికెట్లు పడగొట్టాడు. కిషన్ కుమార్, ఆర్ఎస్ అంబ్రిష్, ఖిలన్ పటేల్, విహాన్ మల్హోత్ర తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో సూర్యవంశీ కొట్టిన ఓ సిక్సర్ స్టేడియం బయట పడింది.

ఇరు జట్ల మధ్య మూడో వన్డే శుక్రవారం బ్రిస్బేన్ వేదికగా జరగనుంది. అనంతరం ఇరు జట్ల మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. బ్రిస్బేన్ వేదికగానే సెప్టెంబర్ 30 నుంచి తొలి టెస్ట్, అక్టోబర్ 7 నుంచి మకే వేదికగా రెండో టెస్ట్ జరగనుంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
8 కరీంనగర్ గురువారం 25 సెప్టెంబర్ 2025

# సాయిపల్లవికి కలైమామణి పురస్కారం



తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఏస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90 మంది కళాకారులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.




# నేడు పవన్ ఓజీ విడుదల

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యధాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.

# నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ

## తమిళ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వంలో అంటూ చక్కర్లు



ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీ-వలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ -టె-ల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# క్యూట్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్న సమంత



సమంత రూత్ ప్రభు.. 'ఏమాయ చేసావే' సినిమాతో అందర్నీ మాయ చేసి పడేసింది. ఈ హీరోయిన్ ఎంట్రీ ఇచ్చిన మొదటి సినిమాతోనే టాలీవుడ్ లో ఎంతో మంచి పేరు సంపాదించింది.. అలా వరుసగా స్టార్ హీరోలతో అవకాశాలు అందుకొని అద్భుతమైన నటిగా పేరు తెచ్చుకోవడమే కాదు ఇండస్ట్రీలో ఉండే బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్ళింది. అలా అక్కినేని వంటి బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్లాక సమంత పేరు ప్రఖ్యాతలు మరింత పెరిగాయి. నాగ చైతన్యని పెళ్లి చేసుకున్న తర్వాత కూడా సినిమాల్లో రాణించిన సమంత పెళ్లైన నాలుగేళ్లకు ఏమైందో ఏమో కానీ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చి విడాకులు తీసుకున్నారు. విడాకుల తర్వాత సమంత సినీ కెరీర్ చాలా వరకు నష్టపోయింది. అదే సమయంలో మయోసైటిస్ వ్యాధి ఆమె జీవితాన్ని తలకిందులు చేసింది. ఈ వ్యాధి వల్ల చాలా సంవత్సరాలు ఇండస్ట్రీకి దూరమైంది కూడా. అప్పుడప్పుడు సినిమాలతో పలకరించినప్పటికీ ఆ సినిమాలు ఆకట్టుకోలేదు. ఇదిలా ఉంటే వ్యాధి నుండి బయటపడ్డ సమంత మళ్ళీ తన అందంపై కాన్సంట్రేషన్ చేసింది. ఎప్పుడు జిమ్ లోనే గడుపుతూ మునపటి రూపాన్ని తెచ్చుకునేందుకు తెగ కష్టపడుతుంది. అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫోటోలు అలాగే తాను ప్రమోట్ చేసే ఉత్పత్తులకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా సమంత తనకి సంబంధించిన కొన్ని క్యూట్ ఫొటోస్ ని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోస్ లో సమంత క్యూట్ లుక్ కి చాలా మంది ఫిదా అవుతున్నారు.

# సైయారా మోజులో కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్

## శ్రమ వృధా అయ్యిందంటూ అనుపమ్ ఖేర్ ఆవేదన

ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు.. విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఒకటి మాత్రం అర్థం అయింది. ప్రపంచం ఒక ప్రేమకథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా' విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

- గజవాహనాన్ని మోసి అమ్మవారి పట్ల తనకున్న అపారమైన భక్తిని చాటుకున్న ఎమ్మెల్యే దంపతులు...
- ఉత్సవాలు వైభవంగా జరగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన పులివర్తి నాని...
- వెండి కవచంతో కూడిన గజవాహన సమర్పణలో దాతలతో పాటు ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి జిల్లా, చంద్రగిరి పట్టణంలో వెలసిన గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి దేవీ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సతీ సమేతంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు. ముందుగా టవర్ క్లాక్ వద్ద ఉన్న వినాయక స్వామి దేవాలయం వద్దకు ఎమ్మెల్యే సతీ సమేతంగా చేరుకున్నారు. శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈఓ మమత కూటమి నాయకులు, భక్తులు, ఎమ్మెల్యే దంపతులను సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే దంపతులు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. శ్రీ వినాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించి వెండి కవచంతో కూడిన గజవాహన సమర్పణలో దాతలతో పాటు ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. గజ వాహనంపై ఉన్న తెరను తొలగించి భక్తులకు కనువిందు చేశారు.ఆలయ పూజారి ఎమ్మెల్యే దంపతులు, గజవాహన దాతలతో కలిపి గజ వాహనానికి ప్రత్యేక పూజలు జరిపించారు. అమ్మవారి వాహనమైన గజవాహనాన్ని టవర్ క్లాక్ వినాయక స్వామి ఆలయం నుంచి వాహనాన్ని మోస్తూ ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే మరియు దాతలు కలిసి ఆలయ ఈవో చైర్మన్ లకు అందజేశారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, ఈవో, చైర్మన్, సభ్యులు కలసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే దంపతులకు కండువాలతో సత్కరించారు. ఆలయ పూజారి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వదించారు.ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ శాశ్వత గజవాహన ఉభయ దాతలు కీర్తిశేషులు జి.ర్ రాజగోపాల్ గారు, వారి శ్రీమతి జి.ర్ కుప్పమ్మ గారి జ్ఞాపకార్థం, వారి వారసులు జి.ర్ విజయ రాఘవులు%-%సతీమణి బేబీ రాణి, జి.ర్ చక్రపాణి, సత్యనారాయణన్%-%హేమావతి ఆధ్వర్యంలో ఈ వెండి గజవాహనం సమర్పించారు. అమ్మవారికి భక్తి, శ్రద్ధా గౌరవాలతో గజవాహనాన్ని సమర్పించిన దాతలకు ఎమ్మెల్యే ఇటువంటి మంచి కార్యాన్ని తల పెట్టారని నమస్కరిస్తూ అభినందించారు.దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శాశ్వత ఉభయ దారులు, తాత్కాలిక ఉభయ దారులు గజవాహనం, గొడుగులు, అన్నదానంతో పాటు దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా, వైభవంగా జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్ కేసుల పై సమీక్ష సమావేశం



- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్....
- ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలందించాలి
- లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి




**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 24 :**రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

బుధవారం రోజు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులను తగ్గించాలని, ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని, ముందస్తు నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ... కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి, నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు, లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలి. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పెండింగ్ లో ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు. నాన్ బేలబుల్ వారెంట్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల గురించి రోడ్ సేఫ్టీ కమిటీ, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి, యంఓ అపెండర్స్, సస్పెక్టు, కేడీలు, డిసీలు, రౌడీలు, పై నిఘా ఉంచి వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, సీఐ లు శివశంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్సై రాజు, భాగ్య లక్ష్మీ రెడ్డి, విజయ్ కుమార్, రాము, బాలరాజు, అశోక్ బాబు, గాయత్రి, రేవతి, స్టేషన్ రైటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదల వరం

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్

**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** రాష్ట్రం లోని ప్రతి గిరిజన తండాకు రహదారుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.బుధ వారం రోజున మండలం లో పర్యటించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ మండలం లోని కీచులాటపల్లి గ్రామం నుండి ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామం వరకు ఎనిమిది కోట్ల రూపాయల నిధులతో నిర్మించతలపెట్టిన రహదారి నిర్మాణం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులు రహదారి నిర్మాణం వల్ల ఎదుర్కుంటున్న సమస్యలను తెల్పగా రైతుల అభీష్టం మేరకే రహదారి నిర్మాణం చేపడతామని రహదారి నిర్మాణం వల్ల ఏ ఒక్క రైతులకు ఇబ్బంది కలగకుండా చూసే బాధ్యత నాది అని ప్రతి గిరిజన తండాకు రహదారి నిర్మాణం తో పాటుగా తండాల్లో సంక్షేమ భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో 78 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 16,87,500 విలువ గల సీఎం సహాయనిధి చెక్కుల తో పాటుగా నాలుగు నెలల క్రితం విద్యుత్ షాక్ తో మరణించిన నంచర్ల గ్రామానికి చెందిన ఎడ్ల





రాజేందర్ రెడ్డి మరణించగా విద్యుత్ శాఖ నుండి వచ్చిన అయిదు లక్షల ప్రమాద బీమా చెక్కును అంద

# నూతన తహసీల్దార్ ని కలిసిన బీసీ సంక్షేమ సంఘమునాయకులు



**నేటిసాక్షి (, కె గంగాధర్)పెగడపల్లి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో పెగడపల్లి మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ ఆనంద్ కుమార్ నిమర్యాదపూర్వకంగా కలిసి కలిసి బోకే సమర్పించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు. నీరటి రాజేకుమార్ గౌరవ అధ్యక్షులు ముల్క రాజేశం, ప్రధాన కార్యదర్శి గర్వాందుల శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు చెట్ల రాజు, కోశాధికారి గంగుల కొమురెల్లి, సంయుక్త కార్యదర్శి పుల్కమ్ జలపతి, సలహాదారులు చిన్నం తిరుపతి,, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ దేవిగా శ్రీ దుర్గా మాత



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 24 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ, మరికల్, నారాయణపేట పట్టణ కేంద్రంలోని వివిధ గ్రామాలలోని దేవి నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ దుర్గామాతను భక్తుల ఆధ్వర్యం లో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం శ్రీ దుర్గా మాత భక్తులకు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు.. మరికల్ మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధన్వాడ మండల పరిధిలోని మంత్రం పల్లి గ్రామంలో టిఆర్ఎస్ యూత్ నాయకులు నరసింహ ఆధ్వర్యంలో శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మరికల్ ఎస్సై కి వినతి



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 24 :** ఆటోలో బ్యాగు పెట్టుకొని సొంత గ్రామానికి వస్తుండగా పడిపోయింద ని నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామానికి చెందిన కే.దీపక్ కుమార్ తెలిపారు. మరికల్ లో స్థానిక విలేకరుల సమావేశంలో కె.దీపక్ కుమార్ మాట్లాడుతూ ఆగస్టు నెల 8వ తేదీన ఆటోలో మరికల్ మండల కేంద్రానికి వస్తుండగా నా యొక్క బ్యాగులో సర్టిఫికెట్లు, ఎస్ఎస్సి మెమో, బోనఫైడ్, టీసి ఎంతో విలువైన సర్టిఫికెట్లు ఉన్నాయని అట్టి బ్యాగు పడిపోయిందన్నారు. ఇట్టి విషయంపై మరికల్ పోలీస్ స్టేషన్లో సర్టిఫికెట్ల గల బ్యాగు పడిపోయిందని మరికల్ ఎస్సై రాములకు వినతి పత్రం అందజేసినట్లు ఆయన వివరించారు.

# దుర్గ సన్నిధిలో కుంకుమపూజలు

## అన్నదానాలు, 108 రకాల నైవేద్యాలు



**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని సుభాష్చంద్రబోస్ విగ్రహం సమీపంలోని శ్రీదుర్గమాత సన్నిధిలో బుధవారం కుంకుమపూజలు నిర్వహించారు. అర్చకులు చెరుకు రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో కుంకుమపూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆనంతరం అన్నదానం నిర్వహించారు. రాయికల్ మండలం మైతాపూర్ శ్రీగిరి దుర్గమాత దేవాలయంలో అమ్మవారికి భక్తులు 108రకాల నైవేద్యాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు జరిగాయి. రాయికల్ నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో దుర్గ నవ రాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. దుర్గ సన్నిధిలో అన్నదానం నిర్వహించారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్**



**నేటిసాక్షి, రాయికల్ :** ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ-క్కుమార్ కోరారు. రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో బుధవారం ఇందిరాశక్తి మహిళ క్యాంటీన్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరిక అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. బ్యాంకు లింకేజీ ద్వార రుణాలు కల్పించి మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు సర్కార్ నిరంతం కృషి చేస్తుందని చెప్పారు. రుణాలను పొంది క్యాంటీన్లు, సోలార్ప్రాజెక్టు, ఆర్టీసి అద్దె బస్సులు, పిండి వంటలు, చేతివృత్తులు, వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు స్టీల్ బ్యాంకుల ఏర్పాటుతో ఉపాధి పొంది మరికొందరికి ఉపాధి కల్పించాలని మహిళలను కోరారు. రాయికల్ పట్టణ అభివృద్ధికి రూ.15కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని అభివృద్ధి పనులు చేపట్టేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ మనోహర్గౌడ్, మెప్మా ఎఒ శ్రీనివాస్గౌడ్, విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్పర్శన్ గండ్ర రమాదేవి, డిఎంసి సునిత, టౌఎంసి శరణ్య, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి డాడ్జీబాల్ పోటీలకు ....

**ఆక్స్ఫర్డ్ అభ్యాస స్కూల్స్ విద్యార్థులు ఎంపిక**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరేళ్ళ బాపు ) :**జగిత్యాల (సెప్టెంబర్ 24) పెద్దపల్లి జిల్లాలోని ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియంలో జరిగిన మూడవ జూనియర్స్ డార్జిబాల్ నేషనల్ సెలక్షన్ ట్రయల్స్లో జగిత్యాలలోని ఆక్స్ఫర్డ్ అభ్యాస స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు ఈ సెలక్షన్స్ లో అభినవ్ రోహన్, శ్రీ చందన, అవని, యశస్విని, సిరి చందన, యశశ్రీ, రెహానుద్దీన్ శశాంక్ నవంబర్ లో గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భోగ రవి ప్రసాద్ – శ్రీదేవి గారు మరియు అధ్యాపక బృందం మరియు పి ఈ టి లు యశ్వంత్, మధుకర్ అభినందించడం జరిగింది.

# తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు

**సైనిక గ్రూప్ జగిత్యాల జిల్లా ఇంఛార్జ్ కి**



**నేటిసాక్షి, రాయికల్ :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామానికి చెందిన పంచతి బాలరాజు సైనిక గ్రూప్ జిల్లా ఇంచార్జిగా పని చేస్తున్నారు. జిల్లాలో యువతకి డ్రగ్స్ అవగాహన సదస్సులు కల్పిస్తూ, ఎవరైతే నిరుపేద కుటుంబం నుండి స్టేట్, సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలకు చదివే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సైనిక గ్రూప్(తెలంగాణ & ఆంధ్రప్రదేశ్)వాట్సాప్ మాధ్యమం ద్వారా 8వేల మందికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చాలమంది యువకులకు ఉచిత బుక్స్, షూస్,ట్రైనింగ్ వంటివి ఇస్తూ 175 మందికి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేసారు. దాంతో వీరు చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటును కల్పించారు. దాంతో బాలరాజును పలువురు గ్రామస్తులు అభినందించారు.

# అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చిన....

**బొప్పన చెరువు కట్ట మైసమ్మ**



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 24 :** ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నయి, మూడవరోజు బుధవారం సందర్భంగా అమ్మవారు భక్తులకు అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చన అమ్మవారు అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయ%శీ% కుంకుమార్చనలు చేశారు భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు హెచ్ఎండిఎ లే అవుట్ నందు గల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలి



- **మరికల్ మండల తాసిల్దార్ కి వినతి....**
- **సిపిఐ(ఎం ఎల్ )మాస్ లైన్**

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 24 :** నారాయణ పేట్ జిల్లా మరికల్ మండలం పల్లె గడ్డ గ్రామస్తులకు దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులు రద్దు చేయాలనీ, వారికి వ్యవసాయ భూములు, ఇండ్ల పై హక్కులు కల్పించాలని కోరుతూ సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు మరికల్ మండల తహసీల్దార్ గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము మాట్లాడుతూ పల్లెగడ్డ వాసులు 270, 271 సర్వే నంబర్ లలో ఇండ్లు కట్టుకొని తరతరాలుగా అక్కడే నివాసం ఉంటూ వ్యవసాయం చేస్తున్నారు. 280 కుటుంబాలు,1650 జనాభ కల్గిన గ్రామస్తులకు అన్నిరకాలుగా హక్కులు ఉన్నాయి. గ్రామ మ్యూటేషను రిజిస్టర్ లో పేర్లు ఉన్నాయి, ఇండ్ల ట్యాక్సిలు కడుతున్నారు, కరెంట్ మీటర్ లు ఉన్నాయి. బిల్లులు కడుతున్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, మిషన్ భగీరథ నీళు,, మురికి కాలువలు ఇలా అన్నీ కూడా ప్రభుత్వం మంజూరు చేసింది నిర్మాణం జరిగి ఉన్నాయి. గతంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయి. ఈ సంవత్సరం 65 ఇందిరమ్మ ఇండ్ల మంజూరితో పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంగా పనులు నడుస్తున్నాయి. ఇలా ప్రభుత్వ నిబంధనలప్రకారం అన్నీ ఉన్నాయి. అయినా దేవాదాయ శాఖ వారు గ్రామ-స్తులకు 2018 నుండి దాఫదఫాలుగా నోటీసులు ఇస్తూ వారిని ఇండ్లు ఖాళీ చేయాలనీ, వ్యవసాయ భూములు వదిలేయాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వారిమీద అక్రమంగా కేసులు బానాయించి హైదరాబాద్ వరకు పోలీస్ స్టేషన్ లు, కోర్టుల చుట్టు తిప్పుతున్నారు. ఈ పరిస్థితులలొ తరతరాలు గా జీవిస్తున్న గ్రామాన్ని వదిలి వారు ఎక్కడికి వెళ్ళలేరు.కావున ప్రభుత్వం బాధ్యతగా వారికి వారి వ్యవసాయ భూములపై, ఇండ్లు ఇండ్ల స్థలాలపై హక్కులు కల్పించి మరోసారి నోటీసులు రాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లొ మాస్ లైన్ పార్టీ మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీం, నారాయణ పేట్ డివిజన్ కార్యదర్శి కె. కాశీనాథ్, గ్రామ-స్తులు హన్మంతు, చన్నయ్య, రాములు, కుర్మయ్య, అఖిల భారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదగిరి, టీయూసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము, జిల్లా సహాయ కార్యదర్శి రామాంజనేయులు ఏఐపికెఎంఎస్ నాయకులు హాజీమలాంగ్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇబ్బందులు కల్గించవద్దు

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**నేటిసాక్షి, రాయికల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం రాయికల్ పట్టణంలో జీవన్రెడ్డి పర్యటించగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కలిసి మీటర్ల విషయమై అధికారులు పెడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసారు. తాము ఇంటి నిర్మాణం చేపడుతున్నామని విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకోగా విద్యుత్ శాఖ అధికారులు ఆంక్షలు పెడుతున్నారని విద్యుత్ మీటర్లు మంజూరు చేయించాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆయనను కోరారు. సత్వరం స్పందించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంబంధిత జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారి సుదర్శనం, రాయికల్ విద్యుత్ శాఖ ఏఈ నవీన్ తో సెల్ఫోన్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విద్యుత్ మీటర్ల సమస్యను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు విద్యుత్ మీటర్ల మంజూరుకై నిబంధనలలో సడలింపుతో అర్హులైన వాళ్లకు విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలన్నారు.అధికారులు లబ్దిదారులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, షాకీర్, బత్తిని భూమయ్య, దాసరి గంగాధర్, రాకేష్, సింగని రమేష్, రాజారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, ఏలేటి జలంధర్ రెడ్డి, కొత్తపెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక వసతులు కల్పించండి

**మున్సిపల్ కమిషనర్కు మహిళల వినతి**



**నేటిసాక్షి, రాయికల్ :** మున్సిపల్ కార్యాలయానికి సమీపంలో ఉన్న 3వ వార్డ్ శివాజీ నగర్ కాలనీ వాసులు బుధవారం మున్సిపల్ కమిషనర్ మనోహర్గౌడ్ను కలిసారు. తమ వార్డులో ఇప్పటికీ సి.సి. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు లేకపోవడంతో వర్షాకాలంలో బురద, మురుగు నీటి సమస్యలు అధికమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేకపోవడం వలన రాత్రివేళ బయటకు వెళ్ళడం కష్టమవుతోందని కాలనీ వాసులు తెలిపారు. చిన్నపాటి వర్షానికి బురదమయమై పాఠశాలకు వెళ్లే విద్యార్థుల వ్యాన్లు, టాక్సీలు మట్టిలో దిగబడుతున్నాయని, కనీస సౌకర్యాలు కల్పించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులు త్వరితగతిన చేపట్టాలని వారు కమిషనర్‌ను కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వారితో మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో ఎక్కడెక్కడ సిసి రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల అవసరాలు ఉన్నాయో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, ఖచ్చితంగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో గంగవ్వ, మానస, రమ, జ్యోతి, లక్ష్మి, లత, జయసుధ, పద్మ, రజిత, శ్వేత తదితరులు ఉన్నారు.

# యువత వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలి

**పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి**



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 24 :** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువత పలు వ్యాపార పరంగా అంచలంచలుగా అభివృద్ధి చెందాలని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి అన్నారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలో రాందేవ్ బట్టల దుకాణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారాలలో యువత యువకులు రాణించాలన్నారు. అనంతరం బట్టల దుకాణం యజమాని జగదీష్ ఆధ్వర్యం లో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెంపర్ణిక రెడ్డికి శాలువాతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విధంగా నారాయణపేట జిల్లా నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి మరికల్ ప్రొఫెషనల్ ఎస్సై మహేశ్వరి కి శాలువాలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగుంది వీరన్న, కాంగ్రెస్ మరికల్ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, మరికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, నాయకులు రామకృష్ణారెడ్డి, చెన్నయ్య, రామకృష్ణ, గోవర్ధన్, ఎన్ ఎస్యూ ఐ నాయకులు అన్వర్, గాజుల మహమ్మద్, పెంట మీద రఘు, టైసన్ రాఘవేంద్ర, పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం



- **మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డితొగుట**

**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 24 :** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన బెజ్జనమైన బిక్షపతి అకాల మరణం చెందడంతో అయన తండ్రి నర్సయ్య, భార్య రేణుక లను పరామర్శించి అండగా ఉంటామని మనోధైర్యం అందించారు.. అలాగే తొగుట లో మాజీ ఎంపీటీసీ బ్రాహ్మన్ల యాదగిరి అకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేసి ఆయన భౌతిక కాయనికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, పిట్ల వెంకటయ్య, బెజ్జనమైన బెజ్జనమైన శ్రీనివాస్, ఈదుగాళ్ళ పర్శరాములు, పిట్ల వెంకటేష్, పులిగారి లక్ష్మణ్, రమేష్, నరేష్, గణేష్, యాదగిరి, శంకర్, స్వామి, నాగరాజు తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై రిపోర్ట్ పారదర్శకంగా ఉండాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంపై అధికారులు ప్రభుత్వానికి తప్పుడు నివేదిక ఇవ్వకుండా, వారిచ్చే నివేదిక పారదర్శకంగా ఉండాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ అన్నారు. బిసి రిజర్వేషన్లపై బుధవారం పట్టణంలోని బిసి సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంఘం నాయకులు మాట్లాడుతూ, ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన హామీని కచ్చితంగా విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలని చూస్తుంటే క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా ప్రభుత్వంను బదనాం చేసే విధంగా, బీసీ జనాభా అధికంగా ఉన్నచోట బీసీలకు రిజర్వేషన్ కల్పించకుండా, ఎక్కడో మారుమూల తండాల్లో బీసీలు లేని చోట బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ, బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే అట్టి అధికారులపై న్యాయ-పోరాటానికి దిగుతామని ధ్వజమెత్తారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విషయంపై ఏ విధంగా ఈ రిజర్వేషన్ అమలు చేస్తున్నారో అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. అనేకచోట్ల బీసీ జనాభా అధికంగా ఉన్నచోట అదేవిధంగా ర్యాండమ్ ప్రకారం గతంలో ఉన్న రిజర్వేషన్ కాకుండా ప్రస్తుత%శీ% ఇతర రిజర్వేషన్ అమలు చేయాలని, ఉన్న నిబంధనల ప్రకారం కొన్ని గ్రామాలలో బీసీ రిజర్వేషన్లు రావాల్సి ఉన్నప్పటికీ అక్కడ బీసీ కాకుండా, ఇతర కులాల వారికి రిజర్వేషన్లు కల్పించారని ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారని, కాబట్టి పకడ్బందీగా, న్యాయబద్ధంగా బీసీ జనాభా ఎక్కడైతే అధికంగా ఉన్నదో అక్కడ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా అధికారులు సహకరించాలని, లేకపోతే వారిపై న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు యాదవ్, గంగాధర్, మురళి, నరేష్, వెంకన్న, జలంధర్, శ్రీను, అంజి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకవచాలంకృతదేవి అవతారం లో అమ్మవారు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)రామచంద్రాపురం :** మండల పరిధిలోని సూరావారిపల్లిలో ఏకవీర సేవా ఫౌండేషన్-సురభి గోసంరక్షణ రక్షణ శాలలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా 3వ రోజు దసరా నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని అమ్మవారు-స్వర్ణకవచాలంకృత దేవి అవతారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. బంగారు కవచంతో అలంకరించబడిన అమ్మవారు కాంతులీనుతూ భక్తులను ఆహ్లాదపరిచారు. ఈ అవతారం ఐశ్వర్యం, శక్తి, కరుణలకు ప్రతీకగా నిలిచిందని ఏకవీర సేవా ఫౌండేషన్ కార్యనిర్వాహక బృందం తెలిపారు సువర్ణకవచం ధరిణీ, సర్వమంగళ దాయినీ జయ జయ జగన్మాతా, శరణ్యే శివవల్లభే శ్లోకాలు భక్తి గీతాలు భక్తులను అలరించాయి కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి పవిత్ర ధూని పూజ గోమాతకు మహిమాన్వితమైన గోపూజ ఉత్సాహభరిత హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులను మైమరపించే చెక్కభజనలు, కోలాటాలు, భక్తి కీర్తనలతో సురభి గోసంరక్షణ క్షేత్రం మారుమ్రోగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వందలాది మందికి కరుణారూపమైన అన్నదానం చేశారు భక్తులు అమ్మవారిని దర్శించుకొని ఐశ్వర్యం, ఆరోగ్యం, శాంతి ప్రసాదాలను పొందారు. సురభి గోసంరక్షణశాలలో ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణంలో దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి

# ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు తొలుత విద్యార్థులు అధ్యాపకులచే కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆరోగ్య కేంద్రంలో శుభ్రత పరిశుభ్రతను పాటించారు ఆరోగ్య కేంద్రంలోని పిచ్చి మొక్కలను దిబ్బలను తొలగించారు ఎన్ఎస్ఎస్ దినోత్సవ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బాలాజీ వివరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయప్రకాష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## కుమ్మరిపల్లిలో కన్నుల పండవగా తెప్పోత్సవం



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలోని నేతాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గమాత తెప్పోత్సవ కార్యక్రమం కన్నులపండవగా జరిగింది. బుధవారం అమ్మవారి ఉత్సవమూర్తులకు అర్చకులు రాంగోపాల్ ఆచార్యల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక చెరువులో తెప్పోత్సవం నిర్వహించారు. మహిళలు మంగళహారతితో అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## ఎన్ఎస్ఎస్ సేవా పథకం కార్యక్రమం





**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురు కుప్పం :** మండలంలోని డాక్టర్ వైయస్సార్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వెదురు కుప్పంలో జాతీయ సేవా పథక దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.లక్ష్మీ ప్రసన్న లత ఎన్ఎస్ఎస్ లో ప్రతి విద్యార్థి పాల్గొని అనేక విధాలుగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని, విద్యార్థుల యొక్క గ్రామాలలో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆరోగ్యపరమైన శుభ్రత పరమైన పచ్చదనానికి సంబంధించిన విషయాలను గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సి మంగళ గౌరీ, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటేశ్వర్లు, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి ప్రభాకర్ రావు కార్యక్రమంలో పాల్గొన్నారు

## మానేరు నదిపై బ్రిడ్జి మంజూరు పై హర్షం



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ ):** మండలంలోని చొక్కారావు పల్లి నుండి ఖాజీపూర్ వరకు మానేరు నదిపై వంతెన నిర్మాణం కోసం నిధులు కోట్లు కృషిచేసిన కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి మరియు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముసుకు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి చొక్కా రావు పల్లి గ్రామ మాజీ సర్పంచులు చిటుకూరి అనంతరెడ్డి ముసుకు కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పార్వతీదేవి అలంకరణలో బోయకొండ గంగమ్మ



**నేటి సాక్షి చౌడేపల్లి :** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహెూత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు పార్వతీదేవిగా కొలువు తీరారు ఉదయాన్నే వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారిని పార్వతీదేవిగా అలంకరించారు ఈ కార్యక్రమానికి తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి సుగుణ సోమల రామచంద్రయ్య కృష్ణవేణి బెంగళూరు ప్రసాద్ చిక్కబల్లాపూర్ మమత రాఘవేంద్ర కడప రామాపురం చంద్రశేఖర్ రెడ్డి దుర్గ బోయకొండ జి ఆర్ ఎస్ రమణ కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు వారందరూ యోగశాలలో పలు హెూమాలలో పాల్గొన్నారు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అమ్మవారి ప్రతిమ తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది సేవలందించారు

# ఉప వైద్య కేంద్రానికి వైద్య ఉపయోగకర వస్తువులు విరాళం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండలంలోని పంచాయతీ కేంద్రం పరికిదొనలో గల ఉప ఆరోగ్య కేంద్రానికి దాత వైద్య ఉపయోగకర వస్తువులను అందించారు ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని సోనాకు దాతలు నుంజర్లపల్లికి చెందిన ప్రభాకర్ నాయుడు నగేష్ నాయుడు లు వ్యాక్సిన్లు భద్రపరుచుకునేందుకు రిఫ్రిజిరేటర్ అదే విధంగా పలు వైద్య పరికరాలను అందించారు దాతలను తెలుగుదేశం పార్టీ నాయకుడు వేలూరు సుబ్రహ్మణ్యం చంగల్ రాయుడు తదితరులు పూలమాలలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు

# అన్నపూర్ణాదేవిగా వైష్ణవి మాత



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రులలో మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన వైష్ణవి దేవి ఉదయమే ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారికి పంచామృత అభిషేకం చేశారు అనంతరం రంగురంగు పూలతో అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు తిరుపతి పుంగనూరు చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఈరోజు ఉ బయదారులుగా తిరుపతికి చెందిన హనుమంత ప్రసాద్ ధర్మపత్ని భారతీ, కదిరేపల్లి కి చెందిన జయ కుమార్ ధర్మపత్ని మంజుల గా వ్యవహరించారు హనుమంత ప్రసాద్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

# గ్రోమోర్ సెంటర్ ను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 24:** నారాయణపేట జిల్లాలోని మండల కేంద్రంలో గ్రోమోర్ సెంటర్ ను మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ రహిమాన్ పరిశీలించారు. బుధవారం నాడు రైతులకు పంపిణీ చేస్తున్న యూరియా కార్యక్రమాన్ని పరిశీలించారు. స్థానిక విలేకరులతో ఏవో రహిమాన్ మాట్లాడుతూ బుధవారం నాడు మరికల్ మండల కేంద్రానికి 13 యూరియా సంచులు వచ్చాయన్నారు. ఇట్టి యూరియా సంచులను రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. గతంలో మరికల్ మండలంలో రైతులకు 46వేల యూరియా బస్తాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన వివరించారు. పోలీసుల సమక్షంలో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# స్వచ్ఛత హి సేవ



**నేటి సాక్షి(జిన్నారం) :** బొల్లారం మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ బి కిషన్, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ గ్రౌండ్ లో మార్నింగ్ వాకర్స్ తో శ్రమదాన కార్యక్రమం నిర్వహించరు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ మార్నింగ్ వాకర్స్ పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది




### డాక్టర్.గంగాధర్

**నేటి సాక్షి జూపాడుబంగ్లా సెప్టెంబర్ 24:** కొత్త స్వరం :- నందికొట్కూరు నియోజవర్గం, జూపాడుబంగ్లా మండలంలోని, తంగేడంచ గ్రామంలో ఈరోజు జరిగిన స్వస్త్ నారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్-ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మరియు సచివాలయం పంచాయతీ సెక్రటరీ లక్ష్మణ స్వామి, ఏఎన్ఎం- శ్వేత, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈరోజు తంగేడంచ గ్రామంలో జరిగిన వైద్య శిబిరంలో డాక్టర్. గంగాధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటే ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఒక ప్రోగ్రామ్ ఇదీ మన ఇంట్లో మహిళలు బాగుంటే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. మన జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు మండలంలోనీ, అన్ని సచివాలయంలలో మరియు వి.హెచ్.సి. లో అక్టోబర్- 2 వరకు ఈ వైద్య శిబిరాలు ఉంటాయి. అసంక్రమిత వ్యాధుల కోసం, మహిళలకు స్క్రీనింగ్, కిశోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు క్షయ వ్యాధి స్క్రీనింగ్, పోషణ అభియాన్ వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు రక్తహీనత పరీక్షలు చేయబడును. అవసరమైన వారికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు.

### కార్యక్రమం ముఖ్య ఉద్దేశం

మహిళ ఆరోగ్యం పై అవగాహన పెంచడం,మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం జరుగుతుంది. పోషకాహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వసక్తి చేయడం జరుగుతుంది.

### ఈ కార్యక్రమం యొక్క లాభాలు

మహిళ ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందన్నారు.తల్లి ఆరోగ్యంగా ఉంటే తన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారన్నారు.మహిళా శక్తి సమాజ శక్తికి పునాది అవుతుందన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాల్లో అందించే వైద్య సేవల గురించి మహిళల్లో గుండె జబ్బులు మధుమేహం నోటి, క్యాన్సర్ మరియు గర్భాశయ క్యాన్సర్లను పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్సలను మరియు రిఫరల్ సేవలు అందించడం జరుగుతుంది. మహిళలు మరియు కిశోర బాలికలలో రక్తహీనతలను గుర్తించి తగిన చికిత్సలను చేయడం జరుగుతుందన్నారు.గర్భవతులను పరీక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు చేయడం, రక్తహీనత గల వారికి చికిత్స చేయడం జరుగుతుంది. పిల్లలలో ఆనీమియా గుర్తించి అవసరమైనది వారికి చికిత్స చేయడం జరుగుతుంది. పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు అందజేస్తారు.యుక్త వయసు బాలికలు మరియు మహిళలకు బహిష్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం జరుగుతుంది.రక్తదాన శిబిరాలు కూడా చేయడం జరుగుతుంది. ప్రతి మహిళకు పౌష్టిక ఆహారంపై అవగాహన చేయడం జరుగుతుంది. తల్లికి ఆహారంగా తీసుకునే వాటిపై పోషక విలువలపై అవగాహన ఉంటే కుటుంబ సభ్యులందరికీ పోషకాహారం అందుతుంది అని ఈ సేవలు కచ్చితంగా చేయడం జరుగుతుంది. కాబట్టి అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందరూ మహిళలు బాగుండాలని, ఆరోగ్యంగా ఉండాలని, ఈ కార్యక్రమం ఉద్దేశం అని డాక్టర్- గంగాధర్ వివరాలు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది- ఏఎన్ యం-శ్వేత, వెల్ఫేర్ అసిస్టెంట్- సాయి కిరణ్, మరియు మహిళా పోలీస్ కారుణ్య వాణీ, డిజిటల్ అసిస్టెంట్-మంజుల, అంగన్వాడీ కార్యకర్తలు- పుష్ప, కుమారి, ఆయాలు, ఆశాలు-రాములమ్మ, శ్యామలమ్మ, తంగేడంచ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**నేటి సాక్షి సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 24 :** పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్ పేట-భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తి నారి సశక్తి అభియాన్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని డి ఎం హెచ్ ఓ ధనరాజ్ తో కలిసి బక్కి వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్వస్థనారి సశక్తి అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. గర్భిణీ స్త్రీలకు , మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని మహిళలు, కిశోర బాలికలు, గర్భిణి స్త్రీలు, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య శిబిరానికి మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మీనరసమ్మ సిసి ప్రభాకర్ ఈశ్వరమ్మ మనమ్మ బాలరాజు తోపాటు వివోఏలు భూపాల్ ,మైపాల్, నర్సిరోద్దీన్ ,శోభ , జ్యోతి వినోద తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశక్తిపీఠంలో వైభవోపేతంగా దసరా ఉత్సవాలు



**నేటి సాక్షి రామచంద్రాపురం :**మండల పరిధిలోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో బుధవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు, ముడవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా దసరా ఉత్సవాలు జరుగుతున్నాయి. శ్రీ త్రిపుర భైరవి కి విశేష పంచామృత అభిషేకం, హోమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ బగళాముఖీ దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహామును పొందారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలల్లో భాగంగా సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు

# సిరిసిల్లలో పాముకు వైద్యం చేసిన వెటర్నరీ డాక్టర్

- **వైద్యుడిపై ప్రశంసలు కురిపించిన స్థానికులు..**
- **మూడు రోజుల పాటు పాము అబ్జర్వేషన్..**

**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ ) :**పామును చూసినా, చివరిక పాము పేరు విన్నా వెన్నులో ఓ రకమైన సన్నని వణుకు మొదలవుతుంది. పాము కనిపిస్తే, ఆ పరిసరాలకు కూడా వెళ్లే ప్రయత్నం చేయం.కానీ, తాజాగా ఓ వెటర్నరీ డాక్టర్ ఏకంగా పాముకే వైద్యం అందించాడు. ప్రాణాపాయం నుంచి బయటపడేశాడు. వైద్యుడు చేసిన పని పట్ల అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగిందంటే..

### సిరిసిల్ల పశు వైద్యశాలకు వెళ్లాడు.

### పామును సిరిసిల్లలో వైద్యశాలకు తరలింపు..


చంద్రంపేటకు చెందిన కాటిపాముల వ్యక్తి దగ్గర పాములు ఉన్నాయి. పాములు ఆడిస్తూ తన జీవితాన్ని గడుపుతున్నాడు. తాజాగా తన ఇంటి సజ్జ మీది నుంచి గడ్డపార తీస్తుండగా జారి పడింది. అది నేరుగా కింద ఉన్న పాము మీద పడింది. ఒక్కసారిగా పాము పొట్ట పడిగిలింది. పొట్టలోంచి ఎయిర్ బ్లాడర్, పేగులు బయటకు వచ్చాయి. పాము కదల్లేని పరిస్థితికి చేరుకుంది. ఎలాగైనా పామును కాపాడుకోవాలని భావించిన ఆయన.. దాన్ని తీసుకుని సిరిసిల్ల పశు వైద్యశాలకు వెళ్లాడు.

పామును కాపాడిన వెటర్నరీ డాక్టర్ అభిలాష్..

వెటర్నరీ డాక్టర్ అభిలాష్ కు సదరు కాటిపాముల వ్యక్తి విషయం చెప్పాడు. తమ పామును కాపాడాలని కోరాడు. పాము పరిస్థితిని గమనించిన డాక్టర్ అభిలాష్ ముందుగా బయటకు వచ్చిన ఎయిర్ బ్లాడర్ పేగులను సరి చేశాడు. వాటిని నెమ్మదిగా కడుపులోకి నెట్టాడు. ఆ తర్వాత సుమారు ఆరు అంగుళాల పొడవు కుట్లు వేశాడు. పాము ప్రాణాలు కాపాడేందుకు అసవరమైన ఇంజెక్షన్లు వేయడంతో పాటు సెలైన బాటిళ్లు పెట్టాడు..

### మూడు రోజుల పాటు అబ్జర్వేషన్..

ఆ పాముకు మూడు రోజుల పాటు తన అబ్జర్వేషన్ లో ఉంచుకున్నాడు డాక్టర్ అభిలాష్. ఆ తర్వాత నెమ్మదిగా కదలడం మొదలు పెట్టింది. ప్రాణాపాయం నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత ఆ పామును సదరు వ్యక్తి అప్పగించాడు. ప్రస్తుతం పాము ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్లు అభిలాష్ చెప్పాడు. అయితే, కొద్ది రోజుల పాటు దానిని జాగ్రత్తగా చూసుకోవాలని సదరు పామును తీసుకొచ్చిన వ్యక్తి సూచించాడు. కొన్ని మందులను కూడా అందించాలని చెప్పాడు. అటు తమ పామును కాపాడిన డాక్టర్ కు కాటిపాముల వ్యక్తి వ్యక్తి కృతజ్ఞతలు చెప్పాడు. చనిపోతుందనుకున్న పామును కాపాడటం సంతోషంగా ఉందన్నారు. పామును కాపాడేందుకు డాక్టర్ ఎంతో కృషి చేసినట్లు వెల్లడించారు. ఆయన కృషి ఫలించి ప్రస్తుతం కోలుకుంటుందన్నారు. పాములకు కూడా చికిత్స చేసి



ప్రాణాలు కాపాడవచ్చని డాక్టర్ అభిలాష్ నిరూపించారని సంతోషం వ్యక్తం చేశాడు. అటు పామును ప్రాణాలను కాపాడిన విషయం తెలియడంతో స్థానికులతో పాటు నెటిజన్లు డాక్టర్ ను ప్రశంసిస్తున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
25 సెప్టెంబర్2025


# తెలంగాణ జాగృతిలో భారీ చేరికలు

- కాంగ్రెస్, బిఆర్ఎస్,ల పార్టీ నుండి తెలంగాణ జాగృతిలో భారీ చేరికలు
- మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్
- కప్పటి పాండురంగారెడ్డి తన అనుచరుల తో భారీ చేరికలు




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలనికి చెందిన కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ... సామాజిక తెలంగాణే లక్ష్యం గా కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు వీడి జాగృతిలో భారీగా చేరికలు ప్రజావ్యతిరేక పాలన అంతం కావాలంటే రాష్ట్రంలో సామాజిక తెలంగాణతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్,బిఆర్ఎస్ కు చెందిన నాయకులు,కార్యకర్తలు బుధవారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి లో చేరారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ, ఆద్వర్యంలో కవిత సమక్షంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు వివిద పార్టీల నాయలులు కార్యకర్తలు బంజారా హిల్స్ లోని పార్టీ కార్యాలయం లో బుధవారం ,బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్రాం రెడ్డి, బిఆర్ఎస్ నాయకురాలు వేదభవాని, కందుకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సభావట్ గణేష్ నాయక్, మాజీ ఎంపిటిసి ఎచ్ ఉండెల బాబురావు,యూత్ వింగ్ మాజీ మీడియా కోఆర్డినేటర్ శివరామక్రిష్ణా రెడ్డి పాటు సుమారు 200 మందికి పైగా జాగృతి తీర్థం పుచ్చుకున్నారు. జాగృతి అధ్యక్షురాలు కవిత బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జాగృతి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని సూచించారు. కప్పాటి పాండురంగారెడ్డి, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డిలు తదితరులు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం అలుపెరగని పోరాటం చేశామని గుర్తు చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఏ ఆదేశాలిచ్చిన సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో జాగృతి నాయకులు నవీన్ చారి అర్చన సేనాపతి,కోల శ్రీనివాస్,కంచర్ల శివారెడ్డి, సంపత్ కుమార్,రవీందర్ ముదిరాజ్,భూషణ్ గౌడ్ జంగయ్య గౌడ్ కిరణ్ కుమార్,యాదగిరి, శ్రీనివాస్, నవీన్ గౌడ్,అమ్రీన్ సుల్తానియా,లావణ్య తదితరుల పాల్గొన్నారు. కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది



- యూరియా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది : మాజీ మంత్రి జగదీష్ రెడ్డి
- సాయి సిద్దు నాయక్ ను పరామర్శించిన : బిఆర్ఎస్ నేతలు

**నేటిసాక్షి, మిర్యాలగూడ**: కాంగ్రెస్ ప్రభుత్వంలో అరాచక పాలన నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం ధర్నా చేసిన మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని గిరిజన యువకుడు సాయి సిద్దు నాయక్ ను పోలీసులు కొట్టిన దెబ్బలకు నడవ లేని స్థితిలో ఉన్న నేపథ్యంలో బుధవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసి.కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, భూపాల్ రెడ్డి, భగత్ కుమార్, విజయసింహా రెడ్డి, మరియు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ లతో కలసి సాయి సిద్దు ను అతని స్వగ్రామం అయిన దామరచర్ల మండలం, కొత్తపేట తండాలో సిద్ధు ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటవిక, అరాచక రాజ్యం నడుస్తోందని, పోలీస్ లను అడ్డం పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి అరాచక పాలన చేస్తుండు అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్తే అక్రమ కేస్ లు పెట్టి దాడులు చేస్తున్నారు పోలీసులని, కొత్తపేట తండా లో యూరియా ధర్నాలో పాల్గొన్నందుకు సాయి సిద్దు అనే గిరిజన యువకుణ్ణి పోలీసులు ఇంతలా కొడతారా, ఇంత దారుణం ఉంటుందా, విచక్షణ రహితంగా కొట్టారు పోలీసులని, అసలు దోషులు కాంగ్రెస్ నాయకులు, హామీలు ఇచ్చి ఎగొట్టారు కాంగ్రెస్ వాళ్ళను కొట్టాలి. సాయి సిద్దును కొట్టిన పోలీసులు లపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, జిల్లా ఎస్పీ పోలీసులను వెనకేసుకొని వాస్తు నరని, జిల్లాలో ఎస్పీ లు కూడా కాంగ్రెస్ నాయకులు లాగా పని చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో అమాయకులను కేసుల్లో ఇరికించి కొడుతున్నారని, రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని, యూరియా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది అని అన్నారు. ఈ ప్రభుత్వం పై తిరుగుబాటు మొదలైందని, ఇంత పనికిమాలిన ప్రభుత్వం ఎక్కడ లేదని, ఈ జిల్లా లో నే యూరియా కోసం లైన్లో నిలబడి తోపులాట జరిగి గాయపడి ఓ గిరిజన మహిళ చనిపోయిందని, అయిన సిగ్గు లేదు ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు యూరియా ను మిర్యాలగూడలో యూరియా లారీలను పక్కదారి పట్టిస్తున్నారని, ఎమ్మెల్యేలు యూరియా దందా చేస్తున్నారని, ఇప్పుడు సాయి సిద్దు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్న అని అన్నారు. ఆ కుటుంబం దిక్కేవరని, పని చేసుకోలేంతగా బాగా కొట్టారని, పోలీసుల ను సెస్పెండ్ చేయాలనీ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గారు తీవ్ర స్థాయి లో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాలాజీ నాయక్, అంగోతు హాతిరాం నాయక్, కుందూరు వీర కోటిరెడ్డి, బాబయ్య, కుర్ర శ్రీను నాయక్,ధనావత్ ప్రకాష్ నాయక్, శ్రీను నాయక్, లింగా నాయక్, ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- వైఖానస ఆగమోక్తంగా సాగిన ధ్వజారోహణం
- పెద్ద శేషునిపై పరమపథ నాథుడు విహారం
- ధ్వజ పటంతో ముక్కోటి దేవతలకు ఆహ్వానం
- కంకణ దారుడైన చెవిరెడ్డి సోదరుడు రఘునాథరెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బుధవారం సాయంత్రం 5.30 గంటల నుంచి 6గంటల మద్యన ఆగమోక్తంగా జరిగిన ధ్వజారోహణంతో ముక్కోటి దేవతలను ఉత్సవాలకు ఆహ్వానం పలికారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామ స్మరణల నడుమ ధ్వజారోహణ కార్యక్రమం కన్నులపండువుగా సాగింది. ముందుగా స్వామి వారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. భేరితాడనం, భేరిపూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడ వీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభంకు విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి.నూతన వస్త్రంపై గరుత్మంతుణ్ణి లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అష్టదిక్పాలకులను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడమే దీని లక్ష్యం.

### పెద్దశేషునిపై పరమపథనాథుడు

శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు బుధవారం రాత్రి 7.30 నుండి 10 గంటల వరకు పెద్దశేష వాహన సేవ జరిగింది. కంకణభట్టార్ శ్రీనివాసాచార్యులు ఉత్సవ మూర్తులను పరమపదనాథుని అవతారంలో ముస్తాబు చేశారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారు ఏడుతలల పెద్ద శేషునిపై పరమపదనాథుని అలంకారంలో స్వామి వారు భక్తులను అనుగ్రహించారు. పెద్ద శేషునిపై విహరించే స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించి కర్పూర హారతులతో తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల గోవింద నామ స్మరణల మద్యన పెద్ద శేషవాహనం తుమ్మలగుంట గ్రామంలోని పురవీధుల్లో తిరిగింది. పెద్ద శేష వాహన సేవలో కంకణదారుడైన చెవిరెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, మంజుల దంపతలు, చెవిరెడ్డి లక్ష్మి, కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### పెద్ద శేష వాహన వైశిష్ట్యం..

ఆదిశేషుడు తన శిరస్సుపై సమస్త భూమండలాన్ని మోస్తుంటారు. శ్రీహరికి సన్నిహితుడైన ఆదిశేషుడు రామావతారంలో లక్ష్మణునిగా, ద్వాపర యుగంలో బలరామునిగా అవతరించి శ్రీమన్నారాయణుడికి అత్యంత ప్రీతిపాత్రుడుగా ఉన్నాడు. శేష వాహనం అనగానే దాస్య భక్తికి నిదర్శనం. స్వామి వారికి పానుపుగా, దిండుగా, పాదుకలుగా, ఛత్రంగా, వాహనంగా శేషుడు సేవ చేస్తుంటాడు. శేషుడిని దర్శిస్తే పశుత్వం తొలగి మానవత్వం, దాని నుండి దైవత్వం, ఆపై పరమపదం సిద్ధిస్తాయని భక్తులు నమ్మకం.

### పాకాల మండలం నుంచి సారె సమర్పణ

బ్రహ్మోత్సవాలలో తొలిరోజున పెద్దశేష వాహనంకు పాకాల మండలం నుంచి భక్తులు స్వచ్ఛందంగా సారె తీసుకువచ్చి సమర్పించారు. మండలంలోని దామలచెరువు, ఉప్పరపల్లి, పెద్దరామాపురం, కొత్త వడ్డేపల్లి, మొగరాల, రమణయ్యగారిపల్లి, గానుగపెంట, ఇ.పాలగుట్ట పల్లి, వల్లివేడు, పేరసానిపల్లి, మద్దనాయునిపల్లి, పదిపుట్లబైలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి సారెను సమర్పించారు. గ్రామ శివార్లకు చేరుకున్న సారెకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు సాదర స్వాగతం పలికి మేళతాళాలు, మంగళవాయిద్యాలతో సాదరంగా ఆహ్వానం పలికారు.

### కంకణ దారుడైన రఘునాథరెడ్డి

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి కంకణ ధారణ చేసుకున్నారు. బుధవారం ఉదయం అభిషేక సేవలో పాల్గొన్న ఆయన సాయంత్రం ధ్వజారోహణ సమయంలో కంకణ దారణ చేసుకుని ఉత్సవాల నిర్వహణ బాధ్యతలను స్వీకరించారు. అక్టోబరు 2వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ఆయన కంకణదారునిగా వ్యవహరిస్తారు.

# అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న గురుసాల కిషన్ చంద్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురు కుప్పం :** గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం ఇనామ్ కొత్తూర్ పంచాయతీ జి.టి కంద్రిగ గ్రామంలో దేవీ నవరాత్రులు సందర్భంగా మూలస్థానం అమ్మవారి ఆలయంలో గత రాత్రి అభిషేక మహోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ తో పాటు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, స్థానిక సర్పంచ్ కఠారి మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మునిచంద్రా రెడ్డి, వ్యాపారవేత్త తులసి రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు కోదండ రెడ్డి, బూత్ కన్వీనర్ బోడిరెడ్డి మోహన్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు గోవిందు యాదవ్, సీనియర్ నాయకులు పుల్లూరు సుధాకర్ రెడ్డి, యువనాయకులు మురళీమోహన్ రెడ్డి, అనిల్ కుమార్, గ్రామస్తులు ధనలక్ష్మీ, నాదముని రెడ్డి లు పాల్గొన్నారు వీరికి ఆలయ కార్యనిర్వహకులు అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు

# అన్న ప్రసాద్ కార్యక్రమం

### కాళిఘాట్ దుర్గామాత అమ్మవారి సన్నిధిలో....

### బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూరుగుల నవీన్ కుమార్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవం- గ్గము మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. కాళీఘాట్ దుర్గామాత అమ్మవారి సన్నిధిలో.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు.. బూర్గుల నవీన్ కుమార్ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుండె మోని పార్వతాలు, యాదగిరి రాజు, పల్నాటి నరేష్, గణపురం రాజు, బూర్గుల నాగేష్, బూర్గుల పరమేష్, బూడిద నాగేష్, కుండే జంగిలి, కుండే వెంకటేష్, బూడిద సతీష్, మంచే మహేష్, మంచే వెంకటేష్, కోర్ర రాజు, జెల్లా మహేష్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# దేవి శరన్నవరాత్రి బతుకమ్మ ఉత్సవాలు

### ఉప్పల్ మినీ శిల్పరామంలో సారీస్ ఆఫ్ ఇండియా మేళ



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 24 :** ఉప్పల్ మినీ శిల్పారామం లో నవరాత్రి బతుకమ్మ దసరా సంబరాలు సారీస్ అఫ్ ఇండియా మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. పోచంపల్లి, బందీని, భాగల్పూరి, సోలాపూర్, హ్యాండ్ బ్లాక్ , టస్సర్ బనారస్ మొదలైన చేనేత చీరలు అందుబాటులో ఉన్నాయి సందర్శకులు అధిక సంఖ్య లో పాల్గొని చేనేత కళాకారులు ప్రోత్సహించవలసినదిగా శిల్పారామం అధికారులు కోరుతున్నారు బుధవారం శమ్మకృతిక కార్యక్రమాలలో భాగంగా హారిక శశయ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో కలిసి ఆడుకున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# దుర్గామాత ను దర్శించుకున్న...

**చొప్పదండి మాజీ %MLA% సుంకే రవిశంకర్.**



**నేటి సాక్షి, కొడిమ్యాల సెప్టెంబర్. 24 :** కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు పూడూరు,అప్పారావుపేట గ్రామాల్లోని దుర్గామాత మండపాలను బుధవారం చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ దర్శించుకుని ఆ అమ్మ దయ చొప్పదండి నియోజకవర్గం ప్రజల అందరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు రోడ్డ శరత్,మాజీ మండల అధ్యక్షులు చింతపంంటి ఆదయ్య, సురుగు శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షులు కొత్తూరి స్వామి, మాజీ వైస్ ఎంపీపీ బల్కం మల్లేశం యాదవ్, మాజీ సర్పంచులు ఏగుర్ల తిరుపతి, గరిగంటి మల్లేశం, ఒల్లాల లింగాగౌడ్,బైరి వెంకటి, చట్ పల్లి హరేందర్, సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, నాయకులు రామంచ లక్ష్మణ్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ మొగిలిపాలెం రమేష్, మహిళా నాయకురాలు గాదె స్రవంతి, బొజ్జ పవన్, నీలగిరి విద్యాసాగర్ రావు, గడ్డమీది రమేష్ గౌడ్ నిర్వాహకులు ఒల్లాల జలంధర్ గౌడ్, బైరి కార్తీక్, చెన్న నరేందర్, మల్లేశం, భవాని అమ్మవారి భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం

**జగిత్యాల రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో**




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరేళ్ళ బాపు) :** జగిత్యాల( సెప్టెంబర్ 24):జిల్లా కేంద్రంలో రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ యాద రామకృష్ణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి జాతీయ సేవా పథకం అనేది గొప్ప కార్యక్రమమని, విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక దృక్పథం, జాతీయ సమైక్యతను నెలకొల్పుతోందని సమాజంలోని యువత యొక్క పాత్రను తెలియజేస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి సమాజ సేవలొ పాల్గొనాలని విద్యార్థులను ఉద్దేశించి చెప్పడం జరిగింది .అదేవిధంగా ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్ మరియు రామకృష్ణ డిగ్రీ మరియు పీ.జీ కళాశాలల ప్రిన్సిపల్ శ్రీ కొక్కుల రాజేందర్ మరియు కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.డి అప్సర్, జె.రాకేష్ అధ్యాపక,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ తిరుపతి సాధనకు అందరూ సహకరించండి.

**డిప్యూటీ కమిషనర్ అమరయ్య.**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** స్వచ్ఛ తిరుపతి సాధనకు అందరూ సహకరించాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక సి.ఎల్.సి. కార్యాలయంలో గాంధేయవాద సంస్థ, ఐ.టి.సి. సంస్థ స్వచ్ఛ మిత్రులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ అమరయ్య మాట్లాడుతూ స్వచ్ఛ త హి సేవ కార్యక్రమాల్లో భాగంగా నగరంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. తిరుపతి నగరాన్ని స్వచ్ఛ తిరుపతిగా మార్చేందుకు మీరందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు..చెత్తను విధానంగా మార్చుకుని, వ్యర్థాలు లేకుండా చూడాలని ఐ టీసీ ఉన్మాకాంత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజీఎస్ అశోక్ కుమార్, హేమ మహేశ్వరి, కుమారి, మెప్మా కృష్ణ వేణు, సోమాకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ప్రశాంతంగా జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలి

- **జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్.**




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు ) :** జగిత్యాల ( సెప్టెంబర్ 24)జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఈరోజు ఆకస్మికంగా జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని సూచించారు.దుర్గా నవరాత్రి ఉత్సవాలు, దసరా వేడుకలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని అన్నారు. మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని అన్నారు.ఎస్పీ అశోక్ కుమార్ వెంట సీ.ఐ కరుణాకర్ ఎస్.ఐ లు కుమారస్వామి ,మల్లేష్ ,రవి కిరణ్ ,సుప్రియ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి




- **గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి**

టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి నరసింహ....

**నేటిసాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 24 :**తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని నారాయణపేట మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా అనంతరం ఎంపీడీఓ సుదర్శన్ గారికి వివిధ డిమాండ్ లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ అనుబంధం) జిల్లా ఉపాధ్యక్షులు బి. నరసింహ, మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి అన్నారు గ్రామపంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనం 19000 లు వర్తింపజేయాలి ఆపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వాటర్ మాన్ కారోబార్ డ్రైవర్ సిఫార్సులు బిల్ కలెక్టర్లు తదితరుల వర్కర్స్ తమ హెూదాను తీసేసి మల్టీపర్పస్ వర్కర్లుగా 2019 నుంచి గుర్తిస్తూ అందరికీ ఒకే విధంగా రూపాయలు 8500 వేతనాలు ఇస్తూ చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని ప్రభుత మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు పిఆర్సి కమిషన్ సూచించిన ఈ విధంగా కనీస వేతనం 19,000 లు బేసిక్ వేతనాలు గా నిర్ణయించి వీటిపై 30 శాతం పిఆర్సి అమలు చేయాలి రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు చేసీ వివిధ డిపార్ట్మెంట్ లింకు జీవోలు జారీ చేస్తుంది కానీ గ్రామపంచాయతీ వర్కర్స్ కు పిఆర్సి అమలు చేస్తున్నట్టు నేటికి ప్రకటించలేదు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ జీవో 60 ప్రకారం అయినా ప్రస్తుతం గ్రామపంచాయతీ వర్కర్స్ వివిధ కేటగిరీలో విభజించి కొత్త వేతనాలు అమలు చేయాలి కేటగిరి 1 ప్రకారం 15600, కేటగిరి 2 ప్రకారం 19500, కేటగిరి 3 ప్రకారం 22760, రూపాయలు చెల్లించాలన్నారు గ్రామపంచాయతీ లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు పనిచేస్తూ చనిపోతే ఆ కుటుంబాలకు గ్రట్యుటీగాని ఇన్సూరెన్స్ కానీ అమలు కావడం లేదు తక్షణమే ఇన్సూరెన్స్ అమలు చేయాలి కార్మిక హక్కుల కోసం కార్మికులు ఉద్యమించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులురాజు, వెంకటయ్య, కృష్ణయ్య, భీమ్ శప్ప, అశోక్, సాయిబాబా, మల్లేష్, గోపాల్ నాయక్, సిద్ది లక్ష్మి, లక్ష్మమ్మ, కథలప్ప, మహేష్, శంకర్, బాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం

- **తాజ్ హెూటల్ సమీపం లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)తిరుపతి, సెప్టెంబర్ 24 :** తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం నేటి బుధవారం సాయంత్రం తాజ్ హెూటల్ సమీపం లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న గౌరవ ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కి ఘన స్వాగతం లభించింది.ఎ వి రాజమౌళి సెక్రటరీ, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఆ. ప్ర. రాష్ట్ర దేవాదాయ మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశ, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, చంద్రగిరి, పూతలపట్టు ఎమ్మెల్యే లు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, మురళి మోహన్, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, ఏపీ గ్రీనింగ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు గౌ. ముఖ్యమంత్రి వర్యులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.ముఖ్య మంత్రి వర్యులకు హెలి ప్యాడ్ వెలుపల కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు.అనంతరం గౌ. ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

# యావత్ విశ్వకర్మలకు కంచె ఐలయ్య క్షమాపణ చెప్పాలి



- **భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసి.ఎస్ రాజు**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరేళ్ళ బాపు ) :** జగిత్యాల సెప్టెంబర్ 24 : జిల్లా కేంద్రంలో భారత్ సురక్ష సమితి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భారత్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసి.ఎస్.రాజు, చెట్ల గంగాధర్, అక్కినపల్లి కాశీనాథం మాట్లాడుతూ ఇటీవల విశ్వకర్మల పై అనుచితంగా వ్యాఖ్యలు చేసిన కంచె ఐలయ్య భేషరతుగా హిందువులైన విశ్వకర్మలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. గతంలో కూడా హిందువులపై అనుచితంగా వ్యాఖ్యలు చేశారని హిందు మతంలో చిలుకలు తీసుకొస్తున్నాడని వెంటనే కంచ ఐలయ్య ను అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ %ూజూ% రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, చిట్ల గంగాధర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి , జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల పోచమల్లు,వేముల దేవరాజం, నారెండుల శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు

- సదస్సుకు హాజరుకానున్న మందకృష్ణ మాదిగ



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 24 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో గురువారం వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నట్లు విహెచ్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు బీకే నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి నరేందర్ బుధవారం తెలిపారు.స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 12 గంటలకు జరుగు ఈ సదస్సుకు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు మరియు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు పెంచి ఇస్తున్నారన్నారు..కానీ తెలంగాణలో రూ.6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశారని వారు ఆ రోపించారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ. 4 వేలకు పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారన్నారు.ఈ నెల ఓటు వేయండి,వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు.ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నారన్నారు.కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారన్నారు.అందులో భాగంగా తెలంగాణ నలుమూల తిరుగుతూ 25 వ తేదీన మంద కృష్ణ మాదిగ దేవరకద్ర కు వస్తున్నారన్నారు. కావున దేవరకద్ర నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు శ్రీనివాస్ గార్డెన్ లో జరిగే మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భైరపోగు శివ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు టైగర్ జంగన్న మాదిగ, విహెచ్పిఎస్ మండలం అధ్యక్షులు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు శ్రీరాములు, వీహెచ్పీఎస్ మండలం నాయకురాలు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి



### ఐసిడిఎస్ సీడిపిఓ సౌందర్య

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** పోషణ మాసం కార్యక్రమాలను గర్భవతులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య అన్నారు, చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సెప్టెంబర్ మాసంలో పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహిస్తుందని, బాలింతలు, గర్భవతులు, చిన్నారులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు తయారుచేసిన వివిధ రకాల పోషకాహారాలను గర్భవతులకు బాలింతలకు అందజేశారు, పోషకాహార స్టాల్స్ ఆకట్టుకున్నాయి, అలాగే చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శంకరమ్మ ప్రధానో ఉ పాధ్యాయులు ఆనంద రెడ్డి, ఉపాధ్యాయుల భూపతి అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, రమా, జ్యోతి, గసికంటి రేణుక, గర్భవతులు బాలికలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు పండుగ కానుక

- సేవ చేయడంలో సంతృప్తి
- మాజీ జెడ్పిటిసి ఎంబరి రాంచంద్రం



**నేటిసాక్షి : జగదేవపూర్ సెప్టెంబర్ 24 :** అనాథ పిల్లలకు సేవ చేయడంలో సంతృప్తి కలుగుతుందని మాజీ జడ్పిటిసి రామచంద్రం పేర్కొన్నారు. బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా జగదేవపూర్ మండల పరిధిలోని అలిరాజపేటలో గల ఎస్ సీ వీ రోస్ సంస్థలో అనాధ బాలబాలికలకు బతుకమ్మ దసరా సందర్భంగా సొంత ఖర్చులతో మాజీ జెడ్పిటిసి ఎంబరి రామచంద్రం నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా సంస్థ వికాస అనాధ బాల బాలికలకు దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. అనాధ పిల్లలకు సేవ చేయడంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. పిల్లలు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుని సమస్త కు మంచి పేరు తీసుకురావడంతోపాటు సమాజ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు జడ్పిటిసి రామచంద్రం లో శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీవీ సంస్థ డైరెక్టర్ అగ్నిస్, కోఆర్డినేటర్ శ్వేత, సయ్యద్, సిస్టర్స్ దీప, స్టెప్పి, శాలి, సహాయరాణి, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి నీళ్లు మోయాల్సిందేనా..?

### ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అంగన్వాడి ఉద్యోగులు..



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట ప్రాథమిక పాఠశాలలో గత ప్రభుత్వం అంగన్వాడీ నూతన భవనాన్ని నిర్మించారు. గత మూడు నెలల క్రితం అంగన్వాడి భవనం ప్రారంభం కాగా మూడు నెలలుగా సజావుగా నీటి సరఫరా ప్రాథమిక పాఠశాల బోరు నుండి తీసుకోగా దసరా సెలవులు రావడంతో బోరు తాళాలతో పాటు మరుగుదొడ్ల తాళాలు కూడా పాఠశాల సిబ్బంది తీసుకుపోవడంతో అంగన్వాడి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంగన్వాడి పిల్లలకు వంట చేసేందుకు వేరే దగ్గర నుండి నీళ్లను తీసుకువస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుడు దొడ్ల తాళాలు కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అంగన్వాడీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తమ సమస్యను తీర్చాలని అంగన్వాడీ సిబ్బంది కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే



**నేటిసాక్షి, చేర్యాల:** చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన పోరండ్ల కృష్ణమూర్తి అనారోగ్యం తో మృతి చెందాడు..ఈ విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించి భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇచ్చారు..పోరండ్ల కృష్ణమూర్తి గతంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఉండి, పల్లా సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ లో కి చేరి పల్లా గెలుపు కోసం చాలా కష్టపడ్డాడు..ఈ సందర్భంగా కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు..కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, మండల నాయకులు శనిగరం లక్ష్మణ్, గ్రామ అధ్యక్షులు పాల బాలరాజు, కోయినేని శ్రీనివాస్, %వీణ% అక్బర్ తదితరులు పాల్గొన్నారు

## సొంత ప్రయోజనాల కోసం పార్టీ మార్పు

### పాండురంగ రెడ్డి పార్టీ మార్పుపై మండిపడ్డ సమత ప్రకాష్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో... కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు మాట్లాడుతూ... కప్పటి పాండురంగ రెడ్డికి పార్టీ ఎన్ని అవకాశాలు ఇచ్చిన అప్పటికి వాటిని సద్వినియోగం చేసుకోకుండా... సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారడం పాండురంగారెడ్డి కి కొత్త ఏం కాదు అంటూ సమత ప్రకాష్ ఘాటుగా విమర్శలు చేస్తూ పాండురంగ రెడ్డి పై మండిపడ్డారు.. అంతేకాకుండా.. పార్టీ కోసం పనిచేసే మంచి వాళ్లను సైతం తన సొంత ప్రయోజనాల కోసం పాండు రంగారెడ్డి వాడుకుంటున్నాడని సమత ప్రకాష్ మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీలో.. ప్రజా పాలనలో పేదవారికి న్యాయం జరుగుతుందే తప్ప ఎక్కడ కూడా అన్యాయం జరగదని తెలియజేస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇలా చెప్పుకుంటూ వెళ్తే పేద ప్రజలకు అండగా ఉంటున్న పార్టీ ఏదైనా ఉంది అంటే ఏకైక పార్టీ అది కాంగ్రెస్ పార్టీ అని సమత ప్రకాష్ తెలియజేశారు

## వైకుంఠ ద్వార దర్శనం టికెట్లపై టీటీడీ కీలక ప్రకటన

### వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల విడుదల వాయిదా

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** డిసెంబర్ 29, 30, 31 తేదీల టికెట్లపై ప్రభావం పరిపాలనా కారణాలతోనే ఈ నిర్ణయమన్న టీటీడీ త్వరలో కొత్త షెడ్యూల్ ప్రకటిస్తామని వెల్లడి శ్రీవారి భక్తులకు టీటీడీ ఒక ముఖ్యమైన ప్రకటన జారీ చేసింది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన టికెట్ల విడుదలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయంతో డిసెంబర్ నెలలో స్వామివారిని దర్శించుకోవాలనుకునే భక్తులు కొత్త తేదీల కోసం వేచి చూడాల్సి ఉంటుంది. డిసెంబర్ 29, 30, 31 తేదీలకు సంబంధించిన రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి బ్రేక్ దర్శనం టికెట్ల జారీని నిలిపివేస్తున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. కొన్ని పరిపాలనాపరమైన కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు స్పష్టం చేశారు. టికెట్ల జారీకి సంబంధించిన సవరించిన షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని, భక్తులు ఈ మార్పును గమనించాలని కోరారు.మరోవైపు, తిరుమల కొండపై భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా స్వామివారిని దర్శించుకుంటున్నారు. కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండే అవసరం లేకుండానే దర్శనం సాఫీగా సాగుతోంది. నిన్న (మంగళవారం) ఒక్కరోజే 63,837 మంది భక్తులు శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వీరిలో 20,904 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ. 2.85 కోట్ల ఆదాయం లభించినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.

## పెద్ద చింతకుంటలో కుంకుమ అర్చన కార్యక్రమం



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 24 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో శ్రీ దేవీ నవరాత్రులను పురస్కరించుకొని గ్రామస్తుల ఆధ్వర్యం లో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మరికల్ గ్రామంలోని శ్రీ దుర్గామాతను ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి, మండల నాయకులు వీరన్న, రామన్ గౌడు, హరీష్ కుమార్, రామకృష్ణారెడ్డి, గోవర్ధన్, చెన్నయ్య, ఆంజనేయులు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లోకి చొరబడి బంగారు పుస్తెలతాడు,సెల్ ఫోన్ దొంగతనం




**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన బైరగోని అనిత ఇంట్లో బంగారు పుస్తెలతాడు, సెల్ ఫోన్ దొంగలించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఎస్సై జె.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 23వ తేదీ రాత్రి అనిత భర్త, పిల్లలు నిద్రలో ఉండగా తాను కూడా రాత్రి 11 గంటలకు పడుకున్నట్లు తెలిపారు. ఉదయం లేచే సరికి ఇంటి తలుపులు తెరిచి ఉండగా, బంగారు పుస్తెలతాడు, సెల్ ఫోన్ కనిపించకపోవడంతో ఇంట్లో వెతికినా దొరకలేదని అనిత తెలిపింది. ఈ విషయాన్ని తన భర్తకు తెలపగా, తాను పొలం పనులకు వెళ్తూ ఇంటి తలుపులు తెరిచి వెళ్లానని భర్త చెప్పినట్లు వెల్లడించారు. గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు అనుమానంతో అనిత ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు చందుర్తి ఎస్సై జె.రమేష్ తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
గురువారం
25 సెప్టెంబర్2025

# చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ 15 కోట్ల నిధులు మంజూరు



**నేటి సాక్షి, చేర్యాల:** జనగామ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, జనగామ శాసనసభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి కృషితో చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు రూ 15 కోట్ల నిధులు మంజూరు చేయించిన సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రం అంబేద్కర్ సెంటర్లో శ్రీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి బాల నరసయ్య మంగోల్ చంటి శివగారి అంజయ్య బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినీ నటుడు పృథ్వీరాజ్ ప్రత్యేక పూజలు

**శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో**



**నేటి సాక్షి శంకర్‌పల్లి: సెప్టెంబర్ 24:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం ఎస్విబిసి మాజీ చైర్మన్, సినీ నటుడు పృథ్వీరాజ్ దంపతులు అర్చకులు ప్రమోద్ ఆధ్వర్యంలో స్వామి వారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి పృథ్వీరాజ్ దంపతులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, హనుమంతు, గోపాల్ ఉన్నారు.

# శంకర్‌పల్లిలో మల్లికార్జున్ ముత్య అప్పాజీ స్వామీజీ



**నేటి సాక్షి శంకర్‌పల్లి: సెప్టెంబర్ 24:** శంకర్‌పల్లి పట్టణానికి బుధవారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన మల్లికార్జున్ ముత్య అప్పాజీ స్వామీజీ ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేశారు. అప్పాజీ వస్తున్న సమాచారం తెలుసుకున్న పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో ఆయనను చూడడానికి వచ్చి, ఆయనతో ఫోటోలు దిగి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ మధు-సూదన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ప్రత్యేక పూజలు చేసిన సీఐ

**ఫతేపూర్ దుర్గమ్మ ఆలయంలో**



**నేటి సాక్షి శంకర్‌పల్లి: సెప్టెంబర్ 24:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డు ఫతేపూర్ దుర్గమ్మ ఆలయంలో బుధవారం సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై శ్రీశైలం అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ జొన్నాడ రాములు సీఐ, ఎస్ఐలను అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు ఉన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- **వీరభద్రయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ జ్యోతి మహేందర్**



**నేటిసాక్షి : జగదేవపూర్ సెప్టెంబర్ 24 :** జగదేవపూర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు క్రీడల్లో రాణించి కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని బుద్ధ వీరభద్రయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ సర్పంచ్ జ్యోతి మహేందర్ గుప్తా పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో ఎస్వీ ఎన్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడాకారులకు ట్రస్ట్ తరపున క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధ వీరభద్రయ్య జ్ఞాపకార్థంగా మెమోరియల్ ట్రస్టు ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే కళాశాలలో క్రీడారంగంలో రాణిస్తున్న విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను అందించినట్లు తెలిపారు. జగదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎంతో చరిత్ర ఉందని క్రీడల్లో రాణించి మరో చరిత్ర సృష్టించాలని సూచించారు. విద్యార్థులు అటు చదువులో ఇటు క్రీడల్లో సత్తా చాటాలని కోరారు. సమాజంలో చదువు, క్రీడల వల్ల గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజన్న, అధ్యాపకులు శ్రీధర్ శర్మ, మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం కృషి







- **రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
- **చేనేత సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న విప్..**

**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..బుధవారం వేములవాడ పట్టణంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉత్పత్తి & వినియోగదారుల సంఘం లిమిటెడ్ 78 వార్షిక 93 వ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు..నేత కార్మికులకు గడిచిన పదేళ్ల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసమని అన్నారు. నేతన్న చేయూత, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలు జమ చేస్తున్నామని అన్నారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,500 మెట్రిక్ టన్నుల నూలు దారం వంద సొసైటీలకు అందించామని అన్నారు. వస్త్ర పరిశ్రమలో ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ, ఐఐహెచ్‌టి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు రైతుల మాదిరిగానే నేత కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతన్న భీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఈ పథకంలో నమోదు కాబడిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు.జిల్లా పరిధిలో చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ పథకం ద్వారా ఇప్పటివరకు 15.62 లక్షల మంది చేయడం జరిగిందని అన్నారు..ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

# సాగు వివరాల నమోదు తప్పనిసరి



**జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి**

**నేటిసాక్షి : జగదేవపూర్ సెప్టెంబర్ 24 :** ప్రతి రైతు సాగుచేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సిద్ధిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి అన్నారు. జగదేవ పూర్ మండలంలోని తీగుల్ గ్రామంలో పత్తి, వరి పంటలను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పంటల సాగు వివరాలు నమోదు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్రాప్ సర్వేలో నిమగ్నమయ్యారని చెప్పారు. సర్వే ముగియగానే ఏ ఈ ఓ లు సంబంధిత జాబితాను గ్రామ పంచాయతీల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలుంటే రైతులు తెలియజేయాలని సూచించారు. క్రాప్ బుకింగ్ చేయని రైతులకు కొనుగోలు ప్రయోజనాలు వర్తించవని అన్నారు. మొక్కజొన్న, పప్పు ధాన్యాలు లాంటి కోతలు పూర్తయిన పంటలు కూడా రైతులు పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఏఈఓ సాయి ప్రసన్న మరియు రైతులు పాల్గొన్నారు.